S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక



సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 19 | సంచిక: 107 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 12 ఫిబ్రవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |




## అమెరికాకు దేశాన్ని అమ్మేశారు

- భరతమాతను అవమానిస్తారా?
- అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత నిప్పులు..
- మోదీపై రాహుల్ ఘాటు విమర్శలు

4

## దేశాన్ని ఎవరూ అమ్మలేరు!



- ఏ ఆధారంతో ఆ మాటలు అంటారు
- రాహుల్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తాం..
- కేంద్ర శాఖ మంత్రి కిరణ్ రిజిజు

4





# మున్సి 'పోల్' సమాప్తం

### ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

**చెదురుమొదురు ఘటనలు మినహా ప్రశాంతం**

- ఓటేసిన పలువురు ప్రముఖులు
- కొడంగ్‌లో ఓటేసిన సీఎం రేవంత్
- మధిరలల ఓటేసిన భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** చెదురుమొదురు ఘటనలు మినహా తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల లోపు క్యూలో నిలుచున్న వారికి మాత్రమే అధికారులు ఓటు వేసే అవకాశం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు పోలింగ్ మిగతా 2 లో

## మున్సిపోల్స్‌లోనూ హస్తం హవా

**70% స్థానాలు కాంగ్రెస్ కైవసం!**

- పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ అంచనా
- కరీంనగర్, నిజామాబాద్‌లో బీజేపీ జోరు



2

తెలంగాణలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు బుధవారం జరిగిన పోలింగ్ ముగియడంతో అందరి దృష్టి ఎగ్జిట్ పోల్స్‌పై నెలకొంది. ప్రముఖ సర్వే సంస్థ పీపుల్స్ పల్స్ విడుదల చేసిన అంచనాల ప్రకారం.. అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా తన ఆధిపత్యాన్ని చాటుకోనుంది.

## వందేమాతరం గీతం ఇక తప్పనిసరి

4

**జగనణమన కంటే ముందే వందేమాతరం**

**ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం**

అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో ఇక నుంచి జాతీయ గీతం జనగణమన కంటే ముందుగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించడాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది. ఈ మేరకు బుధవారం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కొత్త నిబంధలను అమల్లోకి తెచ్చింది. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో అందరూ లేచి నిలబడాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.





ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజున అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. గడిచిన 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను, చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు పురో గమిస్తోందని, ప్రతి రంగంలోనూ వృద్ధి నమోదైందని తెలిపారు.

## 20 నెలల పాలన 60 విజయాలు

- కూటమి నేతలకు జాబితా ఇచ్చిన సీఎం చంద్రబాబు
- ఎన్డీఏ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం చంద్రబాబు సమావేశం
- 20 నెలల పాలనలో సాధించిన విజయాలను వివరించిన సీఎం
- విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగతి సాధించామన్న బాబు
- ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు పిలుపు
- 60 ప్రధాన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల జాబితా విడుదల

5

## రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ గాడిన పడింది

- అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ఏపీ గవర్నర్ ప్రసంగం
- ఉభయ సభలను ఉద్దేశించి బడ్జెట్ సమావేశాల తొలిరోజు ప్రసంగం
- రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.17.62 లక్షల కోట్లకు చేరిందని వెల్లడి
- తలసరి ఆదాయం రూ.2.95 లక్షలకు పెరిగిందని స్పష్టీకరణ
- గత ప్రభుత్వ పాలనపై 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని వెల్లడి



3

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ ప్రక్రియ పక్కాగా గాడిన పడిందని, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ జాగ్రత్తతో కూడిన ప్రాధాన్యతలు, సంస్కరణల ద్వారా రాష్ట్రం వృద్ధి పథంలోకి తిరిగి వస్తోందని గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావే శాల ప్రారంభం సందర్భంగా శాసనసభ, శాసనమండలి ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత 21 నెలల్లో ప్రభుత్వం మౌలిక సంస్కరణలను పూర్తి చేసిం దని, అన్ని రంగాల్లోనూ స్పష్టమైన ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన - మిగతా5లో



## మున్సిపోల్స్‌లో అధికార దుర్వినియోగం

**సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్, హరీష్‌రావు విమర్శలు**

3

మున్సిపల్ ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ క్రమంలో గులాబీ పార్టీ శ్రేణులను ఉద్దేశిస్తూ కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు.

## గ్రూప్-1లో అక్రమాలు నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటు



**అమరావతి :** గ్రూప్-1 ప్రధాన పరీక్షా పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జవాబుపత్రాల మూల్యాంకనంలో జరిగిన అక్రమాలను నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. అడిషనల్ డీజీ స్థాయి అధికారితో సిట్ ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని స్పష్టం చేసింది. మార్చి 16 లోపు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. గ్రూప్-1 పరీక్షా పత్రాల - మిగతా5లో

- గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు
- అక్రమాలు నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటుకు ఆదేశం
- పత్రాలు తారుమారు చేశారా అనేదాన్ని ఫోరెన్సిక్ నిపుణులతో నిర్ధారించాలని వెల్లడి

2




# ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో కుచ్చుటోపీ

## 500 మంది నుంచి 270 కోట్లు వసూళ్లు

## ఎనిమిదేళ్లయినా అతీగతీ లేని ప్రాజెక్టు

## ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** ఊదరగొట్టే ప్రకటనలు ఇస్తారు. అతి తక్కువ ధరకే ప్లాట్స్ ఇస్తామంటూ ఊరిస్తారు. తీరా చూస్తే.. డబ్బులు కట్టించుకుని ఏళ్లకు ఏళ్లు.. వారి చుట్టూ తిప్పించుకుంటారు. డబ్బులు చేతిలో పడ్డాక.. ఉసూరమనిపిస్తారు. అంతా రియల్ మాయాజాలం. ఆ రియల్ మాయకు అమాయకులైన జనం మోసపోతున్నారు. హైదరాబాద్‌లో ఇలాంటి రియల్ మోసాలు చాలా జరుగుతున్నాయి. తాజాగా అలాంటి చీటింగ్ గ్యాంగ్ ఒకటి వెలుగులోకి వచ్చింది. కూకట్‌పల్లిలో వైట్ వాటర్ పేరుతో ప్లాట్స్ అమ్ముతున్నామని ప్రీలాంచ్ ఆఫర్ పేరుతో మోసం చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 500 మంది నుంచి 270 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. పదేళ్ల నుంచి ప్రాజెక్టు పేరు చెప్పి డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వైట్ వాటర్ కన్స్ట్రక్షన్ యజమాని అజయ్‌తో పాటు పలువురుపై కేసుల నమోదు చేసి సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ కేసు మూసాపేట పవర్ నగర్ కాలనీకి చెందిన భోగాడి సుజాత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదు చేశారు పోలీసులు. ఐతే ఈ కేసులో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. వైట్ వాటర్స్ యాజమాన్యానికి ఎ÷–లాట్ కొనుగోలు కోసం ఫిర్యాదుదారు సుజాత సుమారు 80 లక్షల రూపాయలు చెల్లించారు. కానీ ఆమె తీసుకున్న ఎ÷–లాట్‌ను బ్యాంకులో తనఖా పెట్టినట్లు ఆమెకు తెలిసింది. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మరోవైపు వైట్ వాటర్స్ యాజమాన్యం.. ఎ÷–లాట్ల కొనుగోలుదారులకు ఎ÷–లాట్లను స్వాధీనం చేయకుండా ఆలస్యం చేస్తున్నారు. ఇప్పటికే డబ్బు చెల్లించి పదేళు గడిచిపోయిందని బాధితులు చెబుతున్నారు. పైగా ధరలు పెంచడం, ఒకే ప్లాట్‌ను పలుమార్లు అమ్మారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతో వైట్ వాటర్స్ యాజమాన్యంపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిజానికి ఈ వైట్ వాటర్స్ ప్రాజెక్టు వెంచర్‌ను 2018లో ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు కేవలం టవర్స్‌లో నిర్మాణం కొంతమేర పూ–ర్తయింది. అ, ఆ టవర్ల బేస్‌మెంట్లు మాత్రమే పూర్తి చేశారు. ఇ, ఈ టవర్ల నిర్మాణం ఇంకా ప్రారంభం కాలేదు. నమోదు గడువు ఇప్పటికే రెండుసార్లు పొడిగించగా.. ఈ ఏడాది జూన్‌లో అది కూడా ముగియనుందని కొనుగోలుదారులు ఆరోపిస్తున్నారు. గతంలో డిసెంబర్ 2024, డిసెంబర్ 2025లో ఎ÷–లాట్లు హ్యాండ్ ఓవర్ చేస్తామని చెప్పి మోసం చేసినట్లు బాధితులు చెబుతున్నారు. వైట్ వాటర్స్ యజమాని అజయ్‌పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుకున్నారు. ముందస్తుగా డబ్బులు చెల్లిస్తే అతి తక్కువ ధరకే ఎ÷–లాట్ ఇస్తామంటూ అందరిని నమ్మించాడు అజయ్. దీంతో ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో వచ్చిన దీనిని ఆకర్షితులై చాలా మంది పెట్టుబడులు పెట్టారు. ఇప్పటివరకు 270 కోట్ల రూపాయలకు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇక్షచి పోలీసులకి ఇప్పటివరకు వందమంది కాంటాక్ట్ అయ్యారు. మరోవైపు పోలీస్ కేసు నుంచి తప్పించుకునేందుకు అజయ్ కొత్త నాటకానికి తెర తీసినట్టు బాధితులు చెబుతున్నారు. తమకు డబ్బులు ఇస్తామని చెప్పి నమ్మించి.. కొందరి చేత కేసులు విత్ డ్రా చేయించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

## మహాశివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. శివరాత్రి సందర్భంగా వివిధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు రవాణాపరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 2,243 స్పెషల్ బస్సులను నడపాలని నిర్ణయించింది. ఈ నెల 15న మహా శివరాత్రి పండుగ ఉండటంతో.. ఈనెల 14 నుంచి 16 వరకు ఈ ప్రత్యేక బస్సులను నడపనున్నారు. ప్రధానంగా శ్రీశైలానికి 781, వేములవాడకు 416, ఏడుపాయలకు 249, కీసరగుట్టకు 326, వేలాలకు 127, కాళేశ్వరానికి 71 స్పెషల్ సర్వీసులు నడవనున్నాయి. అదేవిధంగా కొమురవెల్లి, అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు 273 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్‌ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, చైర్‌లు, తాగునీటితోపాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను సంస్థ ఏర్పాటు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం శివరాత్రికి నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో 1.5 టైమ్స్ వరకు టికెట్ ధరలను సవరించింది. రెగ్యులర్ సర్వీస్ టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. ఈ నెల 14 నుంచి 16వ తేది వరకు (మూడు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే సవరణ టికెట్ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఏడుపాయలకు తిరిగే స్పెషల్ బస్సుల్లో 15వ తేదీ నుంచి 17 తేదీ వరకు (మూడు రోజులు) సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేస్తుంది. శివరాత్రి ఆపరేషన్స్‌పై ఉన్నతాధికారులతో సంస్థ వీసీ, ఎండీ శ్రీ వై నాగిరెడ్డి ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. శివరాత్రి పండుగకు శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. గత శివరాత్రి కంటే ఈసారి 208 బస్సులను అదనంగా సంస్థ నడుపుతోంది. భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేసింది. మహాశివరాత్రి స్పెషల్ బస్సుల్లో (పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో) రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం.. మహిళలకు యథావిధిగా ఉచిత రవాణా సదు–పాయం అమల్లో ఉంటుంది. తమ ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామని, టికెట్ల బుకింగ్ ను లిలిలి.బిణబసబిఞశిబీబ.తిని వెబ్‌సైట్లో బుక్ చేసుకోవచ్చని, మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033‌2లలో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.



# ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

మొదటి పేజీ తరువాయి

పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని, 16న కార్పొరేషన్ల మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని అధికారులు తెలిపారు. తుది ఓటింగ్ శాతం రాత్రికి వెల్లడి కానుంది. ఎన్నికల బరిలో ఉన్నవారి అదృష్టం ఈనెల 13న తేలబోతుంది. ఈ నెల 13న ఉదయం 8 గంటలకు 136 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ఉంటుంది.:ఉదయం 7 గంటలకే ప్రారంభమైన ఓటింగ్ పక్రియ, సాయంత్రం 5



గంటల వరకు కొనసాగింది. అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్తతలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో వేచి ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. రద్దీ ఎక్కువగా ఉన్న చోట టోకెన్లు జారీ చేసి ఓటింగ్ నిర్వహిస్తున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ చేస్తారు. పోలీసుల భారీ భద్రత నడుమ వీటిని నిర్దేశించిన స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికే దాదాపు 62శాతం పైగా పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో ఓటింగ్ శాతం కార్పొరేషన్ల కంటే మెరుగ్గా ఉన్నట్లు ప్రాథమిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలన్నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

# ఓటేసిన పలువురు ప్రముఖులు

- కొడంగ్‌లో ఓటేసిన సీఎం రేవంత్
- మధిరల ఓటేసిన భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీల్లో ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగిం చుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కొడంగల్ లో ఓటు వేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన హైదరాబాద్‌కు తిరిగి బయల్దేరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిరలో ఓటేశారు. నిజామాబాద్ పట్టణంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కరీంనగర్ పట్టణంలో ఓటేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని





సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకోవాలని బండి సంజయ్ కోరారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపి ధర్మపురి అర్వింద్ తదితరులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నరు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరుగుతున్న



ఈ పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

# మున్సిపోల్స్‌లోనూ హస్తం హవా

- అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు
- 7 కార్పోరేషన్లలో 5 కాంగ్రెస్, 2 బిజెపి గెలుపు
- మున్సిపోల్స్‌పై పీపుల్స్ పల్స్ సర్వే
- పలుచోట్ల ఎంఐఎం కీలకం కానుందని వెల్లడి

| S.NO | CORPORATION | INC | BRS | BJP | AIMIM | CPI | OTHERS |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Ramagundam | 30-40 | 16-20 | 3-6 | - | - | 4-7 |
| 2 | Mancherial | 39-43 | 8-12 | 6-9 | - | - | 1-2 |
| 3 | Kothagudem | 28-34 | 7-9 | - | - | 14-16 | 2-4 |
| 4 | Karimnagar | 14-16 | 10-12 | 24-29 | 6-9 | - | 1-3 |
| 5 | Nizamabad | 10-16 | 2-4 | 26-31 | 8-12 | - | 1-2 |
| 6 | Nalgonda | 21-26 | 8-12 | 6-10 | 2-4 | - | 1-2 |
| 7 | Mahabubnagar | 26-30 | 18-22 | 6-8 | 2-4 | - | 0-1 |

**హైదరాబాద్,ఫిబ్రవరి11 :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు కోలాహలం ముగిసింది. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివెళ్లారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసిపోగా.. బూత్ లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. అయితే, ఎన్నికలు ముగిసిన వెంటనే ఎగ్జిట్ పోల్స్ విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరిగిన ఈ పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోనుందని పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించింది. వారి అంచనాల మేరకు మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబుబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జోరు ప్రద్యించింది. కరీంనగర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను బీజేపీ కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించింది. ఈ రెండు మున్సిపల్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించనుంది. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఎంఐఎం కింగ్ మేకర్ కానున్నదని వెల్లడించింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క మున్సిపల్ కార్పొరేషన్ గెలిచే అవకాశాలు లేవని చెప్పింది. ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టును నిరూపించుకోనుందని సర్వే చెప్పింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించి, వాటిని కైవసం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికలు కోలుకోలేని దెబ్బ తీసేలా ఉన్నాయని తెలిపింది.. ఒక్క మున్సిపల్ కార్పొరేషన్‌ను కూడా గెలుచుకునే అవకాశం ఆ పార్టీకి లేదని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ కార్పొరేషన్లలో అధికార పీఠాన్ని నిర్ణయించడంలో ఎంఐఎం కీలక పాత్ర పోషించనుందని సర్వే వెల్లడించింది.116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ 36శాతం , బీఆర్ఎస్ 29.7శాతం, బీజేపీ 19.3శాతం ఓట్లను సాధించవచ్చని సర్వే పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ 1210–1290 వార్డులను, బీఆర్ఎస్ 860–930 వార్డులను, బీజేపీ 250–270 వార్డులను గెలుచుకునే అవకాశం ఉందని సర్వే చెబుతోంది. మొత్తంగా చూస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొదటి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పట్టును మరింత పటిష్టం చేసుకోగా, బీఆర్ఎస్, బీజేపీలు తమ ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతున్నాయనే విధంగా సర్వే ఫలితాలు వెలువరించింది రామగుండంలో కాంగ్రెస్ 30–34, బీఆర్ఎస్ 16–20, బీజేపీ 3–6, ఇతరులు 4–7 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మంచిర్యాలలో కాంగ్రెస్ 39–43, బీఆర్ఎస్ 8–12, బీజేపీ 6–9, ఇతరులు 1–2 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. కొత్తగూడెంలో కాంగ్రెస్ 28–34, బీఆర్ఎస్ 7–9, సీపీఐ 14–16, ఇతరులు 2–4 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ 26–30, బీఆర్ఎస్ 18–22, బీజేపీ 6–8, ఎంఐఎం 2–4, ఇతరులు 0–1 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. నల్లగొండలో కాంగ్రెస్ 21–26, బీఆర్ఎస్ 8–12, బీజేపీ 6–10, ఎంఐఎం 2–4, ఇతరులు 1–2 వార్డులు గెలుపొందే అవకాశం. నిజామాబాద్ లో కాంగ్రెస్ 10–16, బీఆర్ఎస్ 2–4, బీజేపీ 26–31, ఎంఐఎం 8–12, ఇతరులు 1–2 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. కరీంనగర్ లో కాంగ్రెస్ 14–16, బీఆర్ఎస్ 10–12, బీజేపీ 24–29, ఎంఐఎం 6–9, ఇతరులు 1–3 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మొత్తంగా 68–76 మున్సిపాలిటీలను అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోనుంది. 29–36 మున్సిపాలిటీలను ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, 3–5 బీజేపీ, 0–1 ఎంఐఎం గెలుచుకునే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ తన సర్వే ఫలితాల్లో పేర్కొంది. 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీకి 36 శాతం, బీఆర్ఎస్ కు 29.7 శాతం, బీజేపీకి 19.3 శాతం, ఏఐఎంఐకు 2 శాతం ఓట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని పీపుల్స్ పల్స్ సర్వే తెలిపింది. కాంగ్రెస్ పార్టీ 1210–1290, బీఆర్ఎస్ 860–930, బీజేపీ 250–270, ఏఐఎంఐఎం 35–44, సీపీఐ 12–17, సీపీఎం 10–14, ఇతరులు 90–110 వార్డులు గెలుపొందే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ వెల్లడించింది. దాదాపు 70 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకునే అవకాశం ఉందని సర్వే పేర్కొంది. ముఖ్యంగా మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబూబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయనుందని సర్వే అంచనా వేసింది.

# మూసీ ప్రాజెక్టులో కీలక అడుగు

## భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూసీ అభివృద్ధికి భూసేకరణ పక్రియను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం ఫేజ్ ఏ1లో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్లు, ఫేజ్ ఏ2లో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్లు పరిధిలో అధికారులు భూసేకరణ చర్యలు చేపట్టనున్నారు .హైదరాబాద్, గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో భూముల సేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. సుమారు 50 ఎకరాలకు పైగా భూమి సేకరించేందుకు పక్రియ ప్రారంభమైంది. భూ యజమానులకు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆయా యజమానులు తమ హక్కుల పత్రాలు పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు నిర్దేశిత సమయంలో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఏమైనా అభ్యంతరాలంటే నిర్ణీత సమయంలో తెలియజేయాలని అధికారులు సూచించారు. సర్వే నంబర్లు, గ్రామాల వారీగా పూర్తి జాబితాను కూడా ప్రకటించారు. నిబంధనల ప్రకారం.. ఈ భూసేకరణ పక్రియను అధికారులు చేపట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాల పరిధిలో మూసి



అభివృద్ధి పనులు దశలవారీగా కొనసాగనున్నాయి. మొ–త్తం గండిపేట నుంచి గౌరెల్లి వరకు సుమారు 55 కిలోమీటర్ల పరిధిలో, 14 మండలాలు, 46 గ్రామాల్లో మూసీ అభివృద్ధి జరగనుంది.

# మున్సిపోల్స్‌లో అధికార దుర్వినియోగం

■ సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్, హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** మున్సిపల్ ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ క్రమంలో గులాబీ పార్టీ శ్రేణులను ఉద్దేశిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అలానే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఫైర్ అయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసినా వీరోచితంగా పోరాడిన గులాబీ సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ పురపాలక సమరంలో మీరు కనబరిచిన పోరాట స్ఫూర్తి బీఆర్ఎస్‌కు కొండంత బలాన్నిచ్చింది. పార్టీలో ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్ని నింపింది. రెండేళ్ల పాలనలో ఘోరమైన పరిపాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్.. ఓటమి భయంతోనే ఈ ఎన్నికల్లో ఇంతటి దౌర్జన్య కాండకు దిగారు. కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో మొదలైన పరాభవం, పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతోనే అడుగడుగునా రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు' అని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అక్రమంగా లూటీ చేసిన వేలకోట్ల ప్రజాధనంతో ప్రజాతీర్పునే మార్చాలన్న ఈ కుట్రలను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. పోలీసు శాఖను అడ్డంపెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణులపై సాగించిన వేధింపుల పర్వానికి, దాడులకు రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ప్రజలకిచ్చిన హామీలను, మొత్తంగా పరిపాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన పాపం రేవంత్ రెడ్డిని ప్రతినిత్యం వెంటాడుతూనే ఉంటుంది' అంటూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## అధికార దుర్వినయోగం...ఉల్లంఘనలు

మున్సిపల్ ఎన్నికల్లో.. ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు అడుగడుగునా అధికార దుర్వినియోగానికి, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడటం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. నామినేషన్ల దాఖలు మొదలు పోలింగ్ వరకూ కాంగ్రెస్ అనేక అరాచకాలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆక్షేపించారు. బీఆర్ఎస్ అభ్యర్థులను బెదిరించడం, వారిపై భౌతిక దాడులకు తెగబడటం హేయమైన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని విమర్శించారు. చట్టాన్ని లెక్కచేయకుండా అధికార పార్టీ నాయకుల అడుగులకు మడుగులొత్తిన కొందరు పోలీసుల తీరు గర్హనీయమని ఖండించారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ ఇలాంటి నీచ రాజకీయాలకు తెగబడటం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని అన్నారు. కాంగ్రెస్ కుట్రలు, కుతంత్రాలు, డబ్బు సంచులు, దుష్ట పన్నాగాలు ప్రజల తీర్పును ఏమాత్రం ప్రభావితం చేయలేవని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అధికార పార్టీ అకృత్యాలకు అదరకుండా, బెదరకుండా బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం చివరి వరకు కృషి చేసిన పార్టీ శ్రేణులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్‌పై విశ్వాసంతో ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు చెప్పారు.

# భూపాలపల్లిలో లక్ష రూపాయలు సీజ్

**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 11:** భూపాలపల్లి జిల్లాలోని పోలింగ్ కేంద్రం సమీపంలో రూ.లక్ష రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 22వ వార్డులోని పోలింగ్ కేంద్రం సమీపంలోని ఒక బండ కింద డబ్బులు దాచి, ఓటర్లకు పంచుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకుల చేతిలో ఉన్న డబ్బును పోలీసులు సీజ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఈ డబ్బులను పంచుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బుర్రా సదానందాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాగా, కాంగ్రెస్ ఆరోపణలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. పట్టుబడిన సొమ్ముతో తమకెలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కావాలనే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. నగామలో మున్సిపల్ ఎన్నికలో నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని ఓటర్లు ఆరోపిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సరైన ఏర్పాట్లు చేయలేదని వాపోతున్నారు. వృద్ధుల కోసం వీల్ చైర్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో వారిని చేతులపైనే మోసుకెళ్లాల్సి వస్తుంది.

# బోధన్‌లో దొంగ ఓట్లేసేందుకు యత్నం

## ఇద్దరిని గుర్తించి పట్టుకున్న పోలీసులు

**నిజామాబాద్, ఫిబ్రవరి 11:** మున్సిపల్ ఎన్నికల్లో అక్కడక్కడా కొందరు దొంగ ఓట్లు వేసేందుకు వచ్చి పట్టుబడ్డారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం రాకసిపేట గోశాలలో దొంగ ఓట్లు వేసేందుకు ఇద్దరు వ్యక్తులు ప్రయత్నించారు. బూత్ నెంబర్ 24, 78 లలో ఇతరుల పేరుతో ఓటు వేసేందుకు ఇద్దరు యువకులు వచ్చారు. తప్పుడు గుర్తింపు పత్రాలతో పోలింగ్ కేంద్రంలోకి రావడంతో అధికారులు గుర్తించి పోలీసులకు అప్పగించారు. దీనితో బోధన్ పట్టణం 21వ వార్డు పరిధిలోని అరీసా సాగర్ నగర్ లో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఒకే చోట బీఆర్ఎస్, ఓఎం రెండు పార్టీల కార్యకర్తలు గుమ్మిగూడారు. ఒక్కసారిగా పరస్పర నినాదాలు చేపట్టారు. దాంతో ఆ ప్రాంతమంతా టెన్షన్ వాతావరణం నెలకొంది. రెండు పార్టీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఒకే చోట బిఆర్ఎస్, ఎంఐఎం కార్యకర్తలు గుమిగూడి పరస్పర నినాదాలు చేశారు. దీనితో ఆందోళనకారులను పోలీసులు చెదరగొట్టారు.

# అధికారుల తీరుపై ఎంపీ అర్వింద్ ఆగ్రహం



**నిజామాబాద్, ఫిబ్రవరి 11:** నిజామాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ హల్‌చల్ చేశారు. హరిచరణ్ మార్వాడీ స్కూల్ పోలింగ్ కేంద్రంలో పోలీసులు, ఎన్నికల సిబ్బందిపై అర్వింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అభ్యర్థిని పోలీసులు బయటకు పంపేశారని, ఎన్నికల సిబ్బంది తమకు సహకరించడం లేదని ఎంపీకి కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎంపీ.. పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. సంగతి చూస్తాను అని పోలీసులను ఉద్దేశించి హెచ్చరించారు. ఈ విషయంపై జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం పంపిన ఎంపీ అర్వింద్.. బీజేపీ అభ్యర్థిని బయటకు పంపిన అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్లు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఎంపీ అరవింద్‌పై కేసు నమోదు

**నిజామాబాద్, ఫిబ్రవరి 11:** నిజామాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ హల్‌చల్ చేశారు. 34వ డివిజన్ హరిచరన్ మార్వాడి పోలింగ్ కేంద్రంలో పోలీసులు, ఎన్నికల సిబ్బందిపై అర్వింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ సిబ్బంది, పోలీసులపై దుర్భాషలాడినందుకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. కాగా, పోలింగ్ కేంద్ర వద్ద పోలీసోడికి ఒళ్ళు బలిసిందా? యూజ్లెస్ ఫెలోస్.. కళ్ళు నెత్తికి ఎక్కినయా పోలీసులకి? ఎవరైనా పోలీసోడు పోలింగ్ బూత్ నుండి బయటకు పంపితే తన్నుకుంటూ బయటకు తీసుకురా? పోలీసులపై, పోలింగ్ అధికారులపై బూతులతో రెచ్చిపోయారు. అయితే, బీజేపీ అభ్యర్థిని పోలీసులు బయటకు పంపించారని, ఎన్నికల సిబ్బంది తమకు సహకరించట్లేదని ఎంపీకి కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎంపీ పోలీసులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.


# జగ్గారెడ్డిపై కేసు నమోదుకు ఆదేశం

**సంగారెడ్డి, ఫిబ్రవరి 11:** తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై స్టేట్ ఎన్నికల కమిషన్ సీరియస్ అయింది. జగ్గారెడ్డిపై కేసు నమోదు చేసి, రిపోర్ట్ ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీకి ఎస్ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల మనోభావాలు దెబ్బతీసేలా జగ్గారెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ఎన్నికల సంఘం అభిప్రాయపడింది. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఈరోజు సంగారెడ్డి పట్టణంలోని 34వ వార్డు ఇందిరా కాలనీలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సీసీఎస్ సీఐ శివకుమార్, స్థానిక కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో సీఐ కాంగ్రెస్ నేత కాలర్ పట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలిసి జగ్గారెడ్డి రంగప్రవేశం చేశారు. జగ్గారెడ్డి తన కార్యకర్తను ఆపుతారా..? అంటూ ఆగ్రహానికి లోనయ్యారు. సీఐ శివకుమార్, హోంగార్డు చెన్నయ్యపై బూతులతో రెచ్చిపోయారు. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీంతో స్పందించిన రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే జగ్గారెడ్డిపై అధికారులు కేసు నమోదు చేసి రిపోర్టు చేయాలని స్థానిక ఎస్పీకి ఆదేశాలు జారీచేసింది.

# మూడు కార్పోరేషన్లుగా హైదరాబాద్

## జలమండలి పరిధి విస్తరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

### జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్




**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** జలమండలి పరిధిని విస్తరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ)గా విభజించింది. ఈ క్రమంలోనే మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్ కొనసాగుతుండగా.. సైబరాబాద్‌కు శ్రీజన, మల్కాజ్‌గిరి వినయ్ కృష్ణారెడ్డిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. కాగా.. ఓఆర్ఆర్ పరిధిలో నీటి సరఫరా, సివరేజ్ నిర్వహణను జీహెచ్ఎంసీ నుంచి జలమండలికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధిని కూడా జలమండలి చేపట్టనుంది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధి కూడా చేపట్టనుంది. మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ, హైదరాబాద్ ఈడీగా సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.శశి కిరణాచారిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. అలాగే.. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్‌లతో కలిపి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసింది. ఎల్‌బీ నగర్, ఉప్పల్, మల్కాజిగిరి జోన్ ప్రాంతాలతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయగా.. సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌లతో జీహెచ్ఎంసీని విభజించింది. ప్రస్తుతం 1450 చదరపు కిలోమీటర్ల మేర మంచినీటి సరఫరాతో పాటు 650 చ.కి.మీ.ల మేర సివరేజ్ నిర్వహణ చేస్తున్న జలమండలి.. ఇక నుంచి 2,053 చ.కి.మీ. మేర మంచినీటి సరఫరాతో పాటూ సివరేజ్ నిర్వహణ చూడనుంది. కొత్తగా అవసరమైన ప్రాంతాల్లో సీవరేజ్ ట్రీట్మెంట్ ఎ÷–లాంట్లు నిర్మించేందుకు జలమండలి చర్యలు తీసుకోనుంది. జీహెచ్ఎంసీని మొత్తం 6 జోన్లు, 30 సర్కిళ్లు, 150 వార్డులుగా ప్రభుత్వం విభజించింది. శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్‌లను జోన్లుగా నిర్ణయించింది. ఆయా జోన్ల పరిధిలో సర్కిళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ జోన్: ఆదిభట్ల, బడంగ్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్. చార్మినార్ జోన్: సంతోష్ నగర్, యాకత్‌పురా, మలక్‌పేట, చార్మినార్, మూసారాంబాగ్. ఖైరతాబాద్ జోన్: ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బోరబండ, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట. రాజేంద్రనగర్ జోన్: రాజేంద్రనగర్, అత్తాపూర్, బహదూర్‌పుర, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, జంగమ్మెట్, గోల్కొండ జోన్: గోషామహల్, కార్వాన్, గోల్కొండ, మెహిదీపట్నం, మాసాబ్ ట్యాంక్. సికింద్రాబాద్ జోన్: కవాడిగూడ, ముషీరాబాద్, అంబర్‌పేట్, తార్నాక, మెట్టుగూడ



# బైక్‌పై తిరుగుతూ మంత్రి వివేక ప్రచారం

**మంచిర్యాల, ఫిబ్రవరి 11:** రాజ్యాంగ విలువను, ఎన్నికల విధానాలను రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ తుంగలో తొక్కారు. పోలింగ్ జరుగుతున్న బుధవారంసైతం మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిపాలిటీలో ప్రచారం చేశారనే విమర్శలు వచ్చాయి. చెన్నూర్ 4, 5 బూత్ లలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభ్యర్థులతో కలిసి బైక్ పై తిరుగుతూ ప్రచారం చేశారు. దాదాపు మధ్యాహ్నం 12.25 గంటల సమయంలో బైక్ పై తిరుగుతూ ప్రచారం చేస్తూ కెమెరా కంటపడ్డారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు నిమిషాల వ్యవధిలోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నిన్న సైతం ఇదే తరహాలో క్యాతన్ పల్లి, చెన్నూరు మున్సిపాలిటీ ల్లో తిరుగుతా మంత్రి ప్రచారం చేశారు. దీంతో రాజ్యాంగం, ఎన్నికల కమిషన్ అంటే గౌరవం లేదా.. విచ్చల విడిగా ఇలా అధికార దుర్వినియోగం చేయడం ఏంటి.. మంత్రి స్థాయి వ్యక్తి ఇలా చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంత జరుగుతున్న అడ్డుకోవాల్సిన ఎన్నికల సంఘం, అధికారుల తీరు పై విమర్శలు వెల్లువెత్తాయి.మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలోని ఓ పోలింగ్ కేంద్రం దగ్గర బీఆర్ఎస్ ఏజెంట్ శ్రీనివాస్ గౌడ్‌ను పోలీసులు దౌర్జన్యంగా బయటికి ఈడ్చుకెళ్లారు.

# నరవణె పుస్తక వివాదం

## ప్రచురణ సంస్థ పెంగ్విన్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుందే నరవణె రచించిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకం విడుదలకు ముందే సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతుండటం వివాదాస్పదమవుతోంది. దీనిపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు తాజాగా పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్ ర్యాండమ్ హౌజ్ ఇండియాకు నోటీసులు పంపారు. ప్రచురితం కాని పుస్తకానికి సంబంధించి పలు ప్రశ్నలు సంధిస్తూ వాటికి వివరణ ఇవ్వాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. నరవణె పుస్తకం చుట్టూ నెలకొన్న వివాదంపై పెంగ్విన్ సంస్థ 24 గంటల్లో రెండుసార్లు సామాజిక మాధ్యమాల్లో వివరణ ఇచ్చింది. ఈ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని తొలుత పేర్కొంది. విడుదల కాబోతోన్న పుస్తకం, ప్రీ ఆర్డర్‌కు అందుబాటులో ఉన్న పుస్తకం, పబ్లిష్డ్ పుస్తకం ఒకటి కాదని మార్కెట్లో అన్ని చోట్ల అందుబాటులోకి వచ్చినప్పుడే పబ్లిష్డ్‌గా పరిగణించాలని రెండోసారి వివరణలో పేర్కొంది. నరవణెళి పుస్తకానికి సంబంధించి వచ్చిన ఒక ఆర్టికల్‌ను రాహుల్‌గాంధీ లోక్‌సభలో ప్రస్తావించడం వివాదానికి కారణమైంది. రాహుల్ చర్చలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోక్యం చేసుకుంటూ ఇంకా విడుదల కాని పుస్తకం గురించి ఎలా ప్రస్తావిస్తారని నిలదీశారు. పుస్తకానికి రక్షణ శాఖ అనుమతి అవసరం. అయితే అనుమతి ఇవ్వలేదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ గత వారం ఆ పుస్తకాన్ని పార్లమెంటు వెలుపల ప్రదర్శించడంతో వివాదం ముదిరింది. అయితే పెంగ్విన్ సంస్థ ఇచ్చి ప్రకటనను నరవణెళి సమర్థించారు. 'ఇదే ఆ పుస్తకం స్థితి' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పెంగ్విన్ ప్రకటనను దాంతో షేర్ చేశారు.

# ప్రత్యేక కార్యదర్శిగా జయేశ్ రంజన్

**హైదరాబాద్,ఫిబ్రవరి11:** గ్రేటర్ హైదరాబాద్, మల్కాజ్ గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లకు ప్రత్యేక అధికారిగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ బాధ్యతలు స్వీకరించారు. మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ, హైదరాబాద్ ఈడీగా సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.శశి కిరణాచారిలను రాష్ట్ర సర్కార్ నియమించింది.

# కానిస్టేబుల్‌ను నిలదీసిని బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు

## ఎల్లారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే జాజుల ఆందోళన



**కామారెడ్డి, ఫిబ్రవరి 11:** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పలు ప్రాంతాల్లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. అధికార పార్టీకి అనుకూలంగా, ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. బాన్సువాడ మున్సిపాలిటీలో ఓ కానిస్టేబుల్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను ప్రలోభపెట్టారు. బాన్సువాడ మున్సిపాలిటీ 9వ వార్డులో బందోబస్తు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్.. కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఓటర్లకు చెబుతుండగా అక్కడే ఉన్న బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు నిలదీశారు. దాంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. అధికార పార్టీ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తూ ఎల్లారెడ్డి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని జాజాల సురేందర్ ఆరోపించారు. డీఎస్పీ, సీఐ, ఎస్సై మూకుమ్మడిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేకు మద్దతు తెలుపుతున్నారని, ఎన్నికల పక్రియను అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. కాగా, బీఆర్ఎస్ నిరసనను పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళన చేస్తున్న జాజాల సురేందర్, ఇతర బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి ఇతర ప్రాంతాలకు తరలించారు.



సంపాదకీయం

# స్పీకర్ సమవర్తిగా ఉండాల్సిందే!

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ స్థానానికి ఉన్న గౌరవం, బాధ్యత ఎంతో గొప్పది. స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తేనే అర్థవంతమైన చర్చలకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా, పార్లమెంట్ అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ పాలనలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఏ సమస్యను లేవనెత్తుతాయోనన్న ఆందోళనతో ప్రభుత్వాలు జాగ్రత్తగా వ్యవహరించేవి. నీలం సంజీవరెడ్డి, బలరాం జాఖడ్, శివరాజ్ పాటిల్, పి.ఎ. సంగ్మా వంటి స్పీకర్లు సభాధ్యక్ష స్థానానికి వన్నె తెచ్చారు. విపక్షాలకు మాట్లాడే అవకాశం కల్పించి సభను సజావుగా నడిపించారు. అయితే గత 12 ఏళ్లుగా, ముఖ్యంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం తగ్గిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. విపక్ష సభ్యులు లేచి మాట్లాడాలంటే మైక్ కట్ చేయడం సాధారణంగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రజల సమస్యలు, అభిప్రాయాలు ప్రభుత్వానికి ఎలా చేరతాయి అన్న ప్రశ్న తలెత్తుతోంది. ప్రభుత్వమే చర్చలను ఆహ్వానించాలి. తన పాలనపై ప్రజల్లో ఎలాంటి స్పందన ఉందో తెలుసుకోవాలి. కానీ చర్చ జరిగితే సమాధానం చెప్పాల్సి వస్తుందని ప్రభుత్వం వెనుకంజ వేస్తోందన్న అభిప్రాయం విపక్షాల్లో ఉంది. ఇటీవల లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు ఇండియా కూటమికి చెందిన 118 మంది ఎంపీలు నోటీసు ఇచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే మద్దతు పలికాయి. తృణమూల్ కాంగ్రెస్ ఇంకా నిర్ణయం ప్రకటించలేదు. లోక్‌సభలో అధికార పక్షానికి 293 మంది సభ్యుల బలం ఉండగా, విపక్షాలకు 214 మంది సభ్యుల బలం ఉంది. సంఖ్యాపరంగా అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందే అవకాశాలు తక్కువగా ఉన్నా, సభలో చర్చకు ఇది ఒక వేదిక కావొచ్చు. విపక్ష నేత రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్న ఆరోపణలు, ఎనిమిది మంది ఎంపీల సస్పెన్షన్, మహిళా ఎంపీలపై చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోలేదన్న విమర్శలుఋఋశ్రీశ్రీ ఈ పరిణామాలు సభ నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పటికీ, నిరుద్యోగం, ధరల పెరుగుదల, అవినీతి, ఆర్థిక అసమానతలు వంటి ప్రధాన సమస్యలపై సమగ్ర చర్చలు జరగడం లేదన్న ఆవేదన వ్యక్తమవుతోంది. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ చర్చలు వంటి సందర్భాలు కూడా పూర్తిస్థాయి చర్చలకు దారితీయడం లేదని విపక్షాలు అంటున్నాయి. గతంలో వాజ్‌పేయ్, పి.వి. నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న కాలంలో చర్చలు సాగేవి. విభిన్న అభిప్రాయాలు ఉన్నా, సభలో వాటిని వినిపించుకునే వాతావరణం ఉండేది. ప్రస్తుతం అయితే విపక్ష సభ్యులు పోడియం వద్ద నిరసనలు తెలపడం, సభను బహిష్కరించడం రొటీన్‌గా మారింది. స్పీకర్ పదవి పార్టీ రాజకీయాలకు అతీతమైనది. సభలో అందరికీ సమాన అవకాశం కల్పించాల్సిన బాధ్యత ఆయనదే. అవిశ్వాస తీర్మానం వచ్చిన సందర్భంలోనైనా సభలో సమగ్ర చర్చ జరిగి ప్రజలకు వాస్తవ పరిస్థితి తెలియడం మంచిదే. పార్లమెంట్ ప్రజల వేదిక. అక్కడ ప్రజల సమస్యలు ప్రతిధ్వనించాలి. స్పీకర్ సమవర్తిగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. అధికార పార్టీ కూడా ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించాలి. 2024 ఎన్నికల్లో బీజేపీ బలం తగ్గి, ఎన్‌డిఎ మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతోందన్న వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్యంలో చర్చలే బలం. చర్చల ద్వారా వచ్చిన నిర్ణయాలకే స్థిరత్వం ఉంటుంది. అప్పుడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది.



# అమెరికాకు దేశాన్ని అమ్మేశారు

- భరతమాతను అవమానిస్తారా?
- అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత నిప్పులు..
- మోదీపై రాహుల్ ఘాటు విమర్శలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** "అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టడమే. 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును పణంగా పెట్టి కేంద్ర ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయింది" అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం లోక్‌సభలో కేంద్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, భారత్–అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని 'నిర్బంధ లొంగుబాటు'గా అభివర్ణించారు. ప్రధాని మోదీపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ, "ప్రధానమంత్రి కళ్లలో భయం కనిపిస్తోంది. సాధారణ పరిస్థితుల్లో ఏ భారత ప్రధాని కూడా ఇలాంటి ఒప్పందంపై సంతకం చేయరు. కానీ, ఏదో ఒక అంశం ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఎప్‌స్టీన్ ఫైల్స్ లేదా అదానీ వ్యవహారం వంటి ఒత్తిళ్ల వల్లే మోదీ దేశాన్ని అమ్మేశారు" అని ఆరోపించారు. అమెరికా ఒత్తిడికి



తలొగ్గి చమురు కొనుగోలుపై మన సార్వభౌమత్వాన్ని కోల్పోయామని మండిపడ్డారు. "మనం రష్యా నుంచో, ఇరాన్ నుంచో చమురు కొనాలా వద్దా అనేది అమెరికా నిర్ణయిస్తుందా? వాళ్లు చెప్పినట్టు వినకపోతే 50 శాతం టారిఫ్‌లు వేస్తామని బెదిరిస్తుంటే మన ప్రభుత్వం సాగిలపడింది." అమెరికాలోని భారీ యాంత్రీకృత వ్యవసాయ ఉత్పత్తులకు తలుపులు తీయడం ద్వారా భారతీయ పేద రైతులను అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. "డేటానే 21వ శతాబ్దపు అతిపెద్ద ఆస్తి. కానీ ప్రభుత్వం డేటా లోకలైజేషన్ నిబంధనలను ఎత్తివేసి, అమెరికా కంపెనీలకు 20 ఏళ్ల ట్యాక్స్ హాలిడే ఇచ్చింది. మన డేటాను డాలర్‌ను రక్షించుకోవడానికి అమెరికా వాడుకుంటోంది." భారత ఉత్పత్తులపై అమెరికాలో టారిఫ్‌లు 3 శాతం నుండి 18 శాతానికి పెరిగాయని, ఇది మన టెక్స్‌టైల్ పరిశ్రమను సర్వనాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియా కూటమి ఉంటే ఇలా ఉండేది.. ఒకవేళ ఇండియా కూటమి అధికారంలో ఉండి ట్రంప్‌తో చర్చలు జరిపితే, భారత్‌ను ఒక సమాన భాగస్వామిగా చూడాలని డిమాండ్ చేసేవాళ్లమని రాహుల్ పేర్కొన్నారు. "మాకు మా ఇంధన భద్రత, మా రైతుల ప్రయోజనాలు ముఖ్యం అని ఖచ్చితంగా చెప్పేవాళ్లం" అని ఆయన స్పష్టం చేశారు. రాహుల్ ప్రసంగంపై కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, హర్దీప్ సింగ్ పూరీ తీవ్రంగా స్పందించారు. రాహుల్ ప్రసంగం అంతా అబద్ధాల పుట్ట అని, సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఆయన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# దేశాన్ని ఎవరూ అమ్మలేరు!

- ఏ ఆధారంతో ఆ మాటలు అంటారు
- రాహుల్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తాం..
- కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ:** లోక్‌సభలో ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసి, సభను తప్పుదారి పట్టించిన విపక్ష నేత రాహుల్ గాంధీపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇవ్వనున్నట్టు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంపై నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై బడ్జెట్ చర్చలో రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. వీటిని మంత్రి రిజిజు తోసిపుచ్చారు. రాహుల్ గాంధీ బడ్జెట్ ప్రసంగాన్ని కిరణ్ రిజిజు ప్రస్తావిస్తూ.. 'రాహుల్ గాంధీ సభను తప్పుదారి పట్టించారు. నిరాధార ఆరోపణలు చేశారు. దీనిపై మేము సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తాం. ఉభయసభల్లోనూ సభా కార్యక్రమాల నిర్వహణకు స్పష్టమైన నియమ, నింబంధనలు ఉన్నాయి. ఒక సభ్యుడు మరో సభ్యుడిపై తీవ్ర ఆరోపణలు చేయాలనుకుంటే నోటీసు ఇవ్వాలి, ఆరోపణలను రుజువు చేయాలి' అని అన్నారు. తన వాదనలను నిరూపించే ఆధారలతో సభకు రావాల్సిందిగా రాహుల్‌కు సూచించాలని సభాపతికి తాను కోరనున్నట్టు చెప్పారు.

### ఏ ఆధారంతో ఆ మాటలు అంటారు?

ప్రధానిపైన, ప్రభుత్వంపైన రాహుల్ నిరాధార ఆరోపణలు చేశారని రిజిజు చెప్పారు. 'ప్రధానమంత్రి దేశాన్ని, దేశ ప్రయోజనాలను అమ్మేశారని ఆయన చెబుతున్నారు. దీనికి ఆధారాలున్నాయా? ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీపై కూడా రాహుల్ తీవ్రమైన ఆరోపణలు చేశారు' అని రిజిజు చెప్పారు. ఎలాంటి సాక్ష్యాలు, విధానపరమైన నోటీసులు లేకుండా రాహుల్ ఈ ఆరోపణలు చేశారని, ఆయన చేసిన తప్పుడు ఆరోపణలు, అమర్యాదకర వ్యాఖ్యలతో సహా



ఆయన ప్రసంగం మొత్తాన్ని రికార్డుల నుంచి తొలగించాలని, ముఖ్యంగా ఆయన చెప్పిన అబద్ధాలు, నిరాధార ఆరోపణలను తొలగించాలని అన్నారు. దేశాన్ని అమ్మేశారంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యలపై రిజిజు మండిపడ్డారు. ఏ ఒక్కరూ దేశాన్ని అమ్మడం కానీ, కొనడం కానీ చేయలేరని అన్నారు. కనీసం ఊహించడం కూడా సాధ్యం కాదని అన్నారు.

# వందేమాతర గీతం ఇక తప్పనిసరి

**జగనణమన కంటే ముందే వందేమాతరం**

**ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో ఇక నుంచి జాతీయ గీతం జనగణమన కంటే ముందుగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించడాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది. ఈ మేరకు బుధవారం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కొత్త నిబంధలను అమల్లోకి తెచ్చింది. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో అందరూ లేచి నిలబడాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అంతేకాకుండా అన్ని పౌరపురస్కారాలు ఇచ్చే సమయంలో, రాష్ట్రపతి హాజరయ్యే అన్ని కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపించాలని తెలిపింది. అయితే సినిమా హాళ్లలో దీనిని ప్రదర్శించాల్సిన అవసరం లేదని నిబంధనల్లో పేర్కొంది.



జాతీయ గీతం, గేయం పాడుతుండగా.. అంతరాయం కలిగించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. కొత్త నిబంధనల కింద బాధ్యులకు గరిష్ఠంగా మూడేళ్ల జైలుశిక్ష విధించనున్నారు. ఇదిలా ఉంటే.. బంకించంద్ర ఛటర్జీ తొలుత 1875లో వందేమాతరాన్ని రచించారు. తర్వాత తన ఆనంద్‌మఠ్ నవలలో దీన్ని భాగం చేశారు. ప్రస్తుతం కేందప్రభుత్వం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో తాజా ఉత్తర్వులు వచ్చాయి. అందులో ఆరు చరణాలను పాడాలని కేంద్రం పేర్కొంది. వాటిని 3 నిమిషాల 10 సెకన్లలో ఆలపించాలి. స్వాతంత్ర్య పోరాట సమయంలో ముస్లింలీగ్ అభ్యంతరాల మేరకు.. ఆరు భాగాల్లోంచి ఎలాంటి మతపరమైన ప్రస్తావనా లేని తొలి రెండింటిని మాత్రమే కాంగ్రెస్ స్వీకరించింది. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభుత్వం వివాదంలేని తొలి రెండు భాగాలతో.. వందేమాతరాన్ని జాతీయ గేయంగా ప్రకటించింది.

# నరమేధం

**థాయిలాండ్‌లో ఘోరం..**

**34 మందిని కాల్చి చంపేశాడు..**

**థాయిలాండ్:** దక్షిణ థాయిలాండ్ లో ఘోరం జరిగింది. బుధవారం మధ్యాహ్నం సోంగ్ఖా హ్యాట్ హెయ్ జిల్లాలోని ఓ పాఠశాలలో ఓ సాయుధుడు కాల్పులకు తెగబడ్డాడు. నిందితుడు జరిపిన కాల్పుల్లో 22 మంది చిన్నారులు సహా 34మంది మరణించారు. చాలా మందిని అతను బందీలుగా చేసుకున్నాడు. పాఠశాలలో కాల్పుల మోత వినపడగానే రోడ్డుపై జనాలు ఒక్కసారిగా పరుగులు పెట్టారు. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అనేక మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల లోపల చిక్కుకున్నారని పోలీసులు తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు హాట్ యాయ్ పోలీసులు పాఠశాలను చుట్టుముట్టారు. సాయుధుడితో చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తున్నారు. కాల్పులు జరిపిన వ్యక్తికి 18 ఏళ్ల వయసు ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. పాఠశాల లోపల ఉన్న బందీలను సురక్షితంగా విడిపించేందుకు భద్రతా దళాలు ప్రస్తుతం ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి.




# ఎప్‌స్టీన్‌ను కలిసాను కానీ..

**రాహుల్ ఆరోపణలపై హర్దీప్ సింగ్ పూరి**



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ బడ్జెట్ ప్రసంగం సందర్భంగా 'ఎప్‌స్టీన్ ఫైల్స్' గురించి లోక్‌సభలో తనపై చేసిన ఆరోపణలను కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి తీవ్రంగా ఖండించారు. ఎప్‌స్టీన్‌ను తాను కలిసిన మాట నిజమేనని, అయితే ఇంటర్నేషనల్ పీస్ ఇన్‌స్టిట్యూట్ (ఐపీఐ) ప్రతినిధుల బృందంలో భాగంగానే తాను ఆయనను కలిశానని చెప్పారు. బుధవారం మీడియాతో హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ, సంస్థల మధ్య పరస్పర చర్చలకు సంబంధించిన పరిధిలోనే ఎప్‌స్టీన్‌ను కలిసినట్టు చెప్పారు. ఆయనపై (ఎప్‌స్టీన్) వచ్చిన ఆరోపణలకు, తమ మధ్య జరిగిన సంభాషణలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'మా బాస్‌కు ఎప్‌స్టీన్ తెలుసు. కొన్ని సందర్భాల్లో నేను అతన్ని కలిసాను. ప్రతినిధుల బృందంలో భాగంగా 3-4 సందర్భాల్లోనే సమావేశమయ్యాం. ఎప్‌స్టీన్‌పై ఉన్న ఆరోపణలకు, మా సమావేశానికి ఎలాంటి సంబంధం లేదు. ఆయన కార్యకలాపాలపై కూడా నాకెలాంటి ఆసక్తి లేదు' అని హర్దీప్ సింగ్ అన్నారు. 30 లక్షల ఈమెయిల్స్‌లో కేవలం మూడు, నాలుగు సార్లు మాత్రమే తన పేరు ప్రస్తావన వచ్చిందని చెప్పారు. ప్రతినిధి బృందంలో భాగంగానే ఎప్‌స్టీన్‌ను తాను కలిశానని, ఒక్కసారి మాత్రమే ఈమెయిల్ చేసుకున్నామని, ఆ ఈమెయిల్స్‌ను రాహుల్ చదవాలని సూచించారు. ఎప్‌స్టీన్‌తో సంభాషణల్లో కేవలం 'మేక్ ఇన్ ఇండియా' గురించే మాట్లాడుకున్నట్టు చెప్పారు. రాహుల్ గాంధీ బడ్జెట్ చర్చలో 'ఎప్‌స్టీన్' ప్రస్తావన చేస్తారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో హర్దీప్ పూరి పేరు ఉందన్నారు. దానిపైనే హర్దీప్ పూరి తాజా వివరణ ఇచ్చారు.

# 20 నెలల పాలన.. 60 విజయాలు..

**అమరావతి:** ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజున అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. గడిచిన 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను, చేపట్టిన అభివృద్ధి- సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు పురో గమిస్తోందని, ప్రతి రంగంలోనూ వృద్ధి నమోదైందని తెలిపారు. ప్రజావసరాలను గుర్తించి నిర్ణయాలు తీసుకుంటూ అతి తక్కువ కాలంలోనే ప్రజలు మెచ్చే పాలన అందించామని చంద్రబాబు అన్నారు. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా, 20 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన 60 ప్రధాన కార్యక్రమాలు, సాధించిన విజయాల జాబితాను సీఎం వివరించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:

1. తల్లికి వందనం: రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ. 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం.
2. స్త్రీ శక్తి: 43.51 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు. రూ.1,532 కోట్లు ఖర్చు.
3. దీపం 2 పథకం: 1.08 కోట్ల కుటుంబాలకు ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్ల పంపిణీ. ఇప్పటికి 3.64 కోట్ల సిలిండర్లు అందజేత, రూ.2,891 కోట్లు వ్యయం.
4. అన్నదాత సుఖీభవ: 46.86 లక్షల మంది రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున సాయం. రెండు విడతల్లో రూ.6,310 కోట్లు జమ.
5. ఎన్టీఆర్ భరోసా: నెలకు 63 లక్షల మందికి పింఛన్లు. ఇప్పటికి రూ.58,654 కోట్లు వ్యయం.
6. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం.
7. మత్స్యకార భరోసా: ఏడాదికి రూ.20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు.
8. నేతన్నలకు ఉచిత విద్యుత్: మరమగ్గాలకు 500, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. లక్షకు పైగా కుటుంబాలకు లబ్ధి.
9. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 సాయం. రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి.
10. అన్న క్యాంటీన్లు: 113 నియోజకవర్గాల్లో 205 క్యాంటిన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు.
11. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్.
12. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ, అన్ని వర్గాలకు సమన్యాయం.
13. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం.
14. ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 గౌరవ వేతనం.
15. అర్చకులకు వేతనం రూ.15,000కు పెంపు. నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000, జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం.
16. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీకి తొలి సంతకం.
17. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి. స్టైఫండ్ రూ.12,500కు పెంపు.
18. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.
19. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు. బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు.
20. ప్రతీ నెలా 3వ శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. చెత్తపన్ను రద్దు.
21. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, రూ.3,000 కోట్లతో నూతన రహదారులు.
22. కొత్తగా 25 పారిశ్రామిక పాలసీలు, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు.
23. విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు.
24. 14 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం, 8.36 లక్షల ఉద్యోగాలు.
25. విశాఖలో రూ.1.25 లక్షల కోట్లతో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు.
26. అమరావతిలో క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన. విశాఖలో టీసీఎస్ ప్రారంభం.
27. కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన.
28. తిరుమల సహా ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు.
29. విశాఖలో యోగాంధ్ర, కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ విజయవంతం.
30. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు, పేదలకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు.
31. గ్రామ సభల ద్వారా 3 వేల పనులకు శ్రీకారం, పంచాయతీలకు నిధుల విడుదల, అమరజీవి జలధార పథకం.
32. విద్యా వ్యవస్థలో మార్పులు, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం.
33. గేట్స్ ఫౌండేషన్, టాటాలతో సంజీవని ప్రాజెక్టు, యూనివర్సల్ హెల్త్ పాలసీ ప్రతిపాదన.
34. విద్యుత్ ఛార్జీల పెంపు లేదని ప్రకటన, ట్రూ అప్ భారాన్ని భరిస్తున్న ప్రభుత్వం.
35. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతానికి చేరిక.
36. పేదలకు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తుల స్వీకరణ, 3 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు.
37. ఉచిత ఇసుక పథకం అమలు, నాలా యాక్ట్ రద్దు.
38. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్.
39. తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి-డ్రగ్స్ అరికట్టేందుకు ఈగల్ టాస్క్ ఫోర్స్.
40. మన మిత్ర ద్వారా వాట్సప్ గవర్నెన్స్‌తో 921 సేవలు.
41. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణ.
42. పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి చోటు, రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆస్కారం.
43. విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనుల ప్రారంభం.
44. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల కేంద్ర సాయం.
45. 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ, నిధుల సద్వినియోగం.
46. రాష్ట్రానికి రూ.1 లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే, రైల్వే ప్రాజెక్టులు.
47. కొత్తగా రెండు జిల్లాల ఏర్పాటుతో మొత్తం 28 జిల్లాలు.
48. మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ.
49. రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో రైతులకు రూ.8,120 కోట్లు జమ.
50. మార్కెట్ ఇంటర్వెన్షన్‌తో వివిధ పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం.
51. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు.
52. సాగునీటి ప్రాజెక్టులకు 20 నెలల్లో రూ.23,793 కోట్ల ఖర్చు.
53. హంద్రీనీవా పనులు పూర్తి చేసి సీమకు 43 టీఎంసీల తరలింపు.
54. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.571 కోట్లు వ్యయం.
55. శరవేగంగా పోలవరం నిర్మాణం, 2027 పుష్కరాలకు ప్రారంభం.
56. తుంగభద్ర గేట్ల మరమ్మతులకు ఏపీ వాటాగా రూ.55 కోట్లు.
57. రూ.610 కోట్లతో వివిధ ప్రాజెక్టుల మరమ్మతులు, రూ.878 కోట్లతో కాలువల నిర్వహణ.
58. 6,047 సాగునీటి సంఘాలకు ఎన్నికలు.
59. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రం మీదుగా 3 హై స్పీడ్ రైల్ కారిడార్లు.
60. ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు సంక్షేమ ఫలాలు.

# మరో 15 ఏళ్లు మనం ఇలాగే బలంగా నిలబడాలి

-మొదటిపేజీ తరువాయి

కమిటీ హాలులో జరిగిన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. గడిచిన 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు రాకపోవడం శుభపరిణామమని, ఇదే ఐక్యతతో పనిచేసి ఎమ్మెల్యేలు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఎన్నికల నాటి కంటే ఇప్పుడు కూటమిపై ప్రజా మద్దతు మరింత పెరిగిందని చంద్రబాబు అన్నారు. "గుజరాత్‌లో బీజేపీ వరుసగా ఐదుసార్లు గెలిచి అధికారంలో ఉంది. ఒకే ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైంది. మన రాష్ట్రంలోనూ అదే జరగాలి. మరో 15 ఏళ్ల పాటు మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి రావాలి. అప్పుడే శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడగలం" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

### ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు

ఈ సందర్భంగా శాసనసభ్యులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. "అసెంబ్లీ సమావేశాలను ప్రతి సభ్యుడు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందరూ సభలోనే ఉండాలి. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజామోదయోగ్యంగా సభను నడుపుదాం" అని అన్నారు. త్వరలోనే జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గాల్లో పెండింగ్ పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

### విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం తన పాలసీనే మార్చుకుంది

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్లే రాష్ట్రం వేగంగా కోలుకుంటోందని చంద్రబాబు వివరించారు. "వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టామంటే దానికి కేంద్రం చేయూతే కారణం. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇవ్వకపోయి ఉంటే అవి ముందుకు కదిలేవి కావు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తున్నామంటే అది కేంద్రం సాయంతోనే. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం తన పాలసీనే మార్చుకుంది. ఫలితంగా, మొదటిసారిగా స్టీల్ ప్లాంట్ ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలు సాధించింది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామంటే దాని వెనుక కేంద్రం అండ ఉంది. ఈ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఎమ్మెల్యే ఓన్ చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతలు ఎదుర్కొన్న అణచివేతను చంద్రబాబు గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను విశాఖలో హోటల్ గదికే పరిమితం చేయడం, తన అరెస్టు సమయంలో ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం వంటి ఘటనలను ప్రస్తావించారు. అలాంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఐక్యంగా నిలబడి గెలిచామని, ఈ స్ఫూర్తిని ఎప్పటికీ మరువకూడదని హితవు పలికారు.

### కూటమి ధర్మానికి కట్టుబడి ఉందాం: పవన్ కల్యాణ్

ముఖ్యమంత్రి అభిప్రాయంతో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూర్తిగా ఏకీభవించారు. గత 20 నెలలుగా ఐక్యంగా పనిచేసి, వైసీపీ ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ప్రగతి బాట పట్టిస్తున్నామని అన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం మరో 15 ఏళ్లు కూటమి కలిసి ఉంటుంది. ఐక్యంగా ముందుకు వెళ్తుంది. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ అవసరం. పార్టీల మధ్య ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే, వాటిని అంతర్గతంగా కూర్చుని పరిష్కరించుకోవాలి. ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి పనిచేయాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

### వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండండి

వైసీపీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగిస్తుండగా 11 నిమిషాల పాటు నిరసన తెలిపి వాకౌట్ చేశారు. అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాలులో చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, వైసీపీ కుట్రల పట్ల కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ హిందూమతాన్ని గౌరవిస్తారని అన్నారు. మన ప్రభుత్వంపై జగన్, ఆయన పార్టీ చేసే కుట్రలను గుర్తించాలని అన్నారు. అనంతరం, పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే అవసరమైన విషయం ఎంత మాట్లాడామనేది ముఖ్యమని అన్నారు. దావోస్‌లో ముఖ్యమంత్రి, తాను ప్రతి సంస్థపై ముందస్తుగా కసరత్తు చేసినట్లు చెప్పారు. అందుకే తమను కలిసిన ప్రతి సంస్థకు ముఖ్యమంత్రి క్లుప్తంగా ఏడు నిమిషాల్లోనే విషయం చెప్పి ముగించేవారని గుర్తు చేసుకున్నారు. అందుకే తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి కలవగలిగారని అన్నారు. శాసనసభలో కూడా సభ్యులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

# ఆ ప్రాంతాలు.. ఇక సూపర్

**నెల్లూరు :** రాష్ట్రంలో రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకు రైల్వే లైన్లను 4 వరుసలకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మార్గంలో రైల్వే లైన్లు పెరగడం ద్వారా సరకు రవాణా వేగవంతంగా చేయవచ్చు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 774 రైల్వే లెవల్ క్రాసింగ్ల వద్ద ఆర్వోబీ, ఆర్‌యూబీలను నిర్మించి, రైల్వే గేట్లు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. హైదరాబాద్- అమరావతి- చెన్నై, హైదరాబాద్-బెంగళూరు వంటి బుల్లెట్ రైలు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్లడం వల్ల ఏపీకి భారీ ప్రయోజనం చేకూరుతుందని సీఎం చంద్రబాబు దీమా వ్యక్తం చేశారు. రైల్వేతో పాటు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సైతం నిధుల కొరత ఉన్న కారణంగా, అందుకు అవసరమైన భూసేకరణపై కలెక్టర్లు ఫోకస్ చేయాలని సూచించారు. గడువులోగా భూములు సేకరించేందుకు ప్రయత్నించాలని, తమకు సంబంధం లేదు అనేలా కలెక్టర్లు వ్యవహరించకూడదని మంత్రులు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు



సూచించారుప్రస్తుతం ఉత్పత్తుల రవాణా ఖర్చు సగటున 14 శాతంగా ఉందని, దీనిని 7 నుంచి 8 శాతానికి తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీలో ప్రస్తుతం 400 లక్షల టన్నుల ఉద్యాన పంటలు ఉత్పత్తి అవుతుండగా, రాబోయే ఐదేళ్లలో దీనిని 1,000 లక్షల టన్నులకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అనంతపురం నుంచి అరటిపండ్ల రవాణా తరహాలోనే అన్ని రకాల పంటల ఎగుమతుల కోసం మెరుగైన లాజిస్టిక్స్ సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. అలాగే సీ ప్లేన్ల నిర్వహణలో ఏపీ దేశానికే ఆదర్శంగా నిలవబోతోందని చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని భారీగా తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం యూనిట్‌కు రూ. 5.18 ఉన్న వ్యయాన్ని ఎలాగైనా సరే రూ. 4 లోపు (రూ. 3.90) తీసుకురావడమే లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి, స్టోరేజీ, డిస్ట్రిబ్యూషన్ అన్నీ ఒకే దగ్గర ఉండేలా నూతన విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ట్రూడౌన్ ద్వారా వినియోగదారుడికి ప్రయోజనం దక్కేలా చూస్తామన్నారు. గతంలో నీటి కొరత, విద్యుత్ కొరత అధికంగా ఉండేది. ఇప్పుడు వాటిని అధిగమించామన్నారు. పర్యావరణ హితం కోసం ఆర్టీసీలో 1,000 విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతున్నామని, పీఎం కుసుమ్, సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కలెక్టర్లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. భూగర్భ జలాలు ఒక్క మీటరు పెరగడం ద్వారా మనకు రూ.4 వేల కోట్ల వరకు ఆదా అవుతుందని తెలిపారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా, నిర్లక్ష్యం లేకుండా కలెక్టర్లు, అధికారులు పనిచేసి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలన్నారు.

## గ్రూప్-1లో అక్రమాలు నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

మూల్యాంకనంపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై దాఖలైన అప్పీల్ పిటీషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మూల్యాంకనంలో అక్రమాలను తేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అదనపు డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో సిట్ బృందం ఏర్పాటు చేయాలని న్యాయస్థానం పేర్కొంది. దర్యాప్తు జరిపేటప్పుడు రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. విజయవాడలో జరిగిన మూల్యాంకనం సమయంలో వినియోగించిన బార్ కోడ్‌లు, అసలు ఓఎంఆర్ షీట్లు, వాటి వివరాలు ఒకదానితో ఒకటి సరిపోలుతున్నాయో? లేదో అనే విషయాన్ని విశ్లేషించాలని స్పష్టం చేసింది.

ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున వారందరినీ ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ చేయాలని సీఎస్‌ను ఆదేశించింది. ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలపై నివేదికను కోర్టుకు సమర్పించాలని సీఎస్‌కు స్పష్టం చేసింది. మార్చి 16 లోపు గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై సిట్ నివేదికను కోర్టుకు సమర్పించాలని సూచించింది.

### 2018లో గ్రూప్-1 నోటిఫికేషన్

2018లో అప్పటి ప్రభుత్వం 169 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా 2019లో పరీక్షలను నిర్వహించారు. 2021లో పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. జవాబుపత్రాలను డిజిటల్ వాల్యూషన్ చేశారని నోటిఫికేషన్ ప్రకారం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయించాలని కోరుతూ పలువురు అభ్యర్థులు 2021లో హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్‌పై విచారించిన న్యాయస్థానం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలతో ఏపీపీఎస్సీ 2022లో మాన్యువల్‌గా మూల్యాంకనం జరిపిన తర్వాత ఫలితాలను విడుదల చేసింది. గ్రూప్-1 ప్రధాన పరీక్షా జవాబు పత్రాలను హ్యాయ్ ల్యాండ్‌లో ఒకసారి, వేరే ప్రాంతంలో మరోసారి మూల్యాంకనం జరిపారని దీనివల్ల తాము అనర్హులు అయ్యామని పలువురు అభ్యర్థులు 2022లో హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు.

### 2024 మార్చి 13న కీలక తీర్పు

ఈ వ్యాజ్యాలపై హైకోర్టు సింగిల్ జడ్జి విచారణ జరిపింది. ఈ దశలో ఇంటర్వ్యూలను నిలువరించలేమన్న న్యాయస్థానం ఇంటర్వ్యూ నిర్వహించేందుకు అనుమతినిచ్చింది. ఇంటర్వ్యూలో సెలక్ట్ అయిన వారిని ఉద్యోగాల్లో నియమించాలని కోర్టు సూచించింది. నియామకాలు జరిపే సమయంలో అభ్యర్థులు కోర్టు తుది తీర్పుకు లోబడే ఉండాలంటూ అండర్ టేకింగ్ లెటర్ తీసుకోవాలని ఏపీపీఎస్సీని ఆదేశించింది. గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి, తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చి 13న కీలక తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును సవాలు చేస్తూ ఏపీపీఎస్సీ, ఉద్యోగాలు పొందిన వారు, పొందని వారు ధర్మాసనం ముందు వేర్వేరుగా అప్పీళ్లు వేశారు. 'అప్పీళ్లలో' ఉద్యోగాలకు ఎంపికన అభ్యర్థులు కొందరు దాఖలు చేసిన 'అనుబంధ పిటిషన్లపై' హైకోర్టులో వాదనలు ముగిశాయి. మాన్యువల్ మూల్యాంకనంలో జరిగిన అక్రమాలను వెలికితీసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

## ఏపీ ఏఐ లివింగ్ ల్యాబ్స్‌కి ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పరుచుకున్న అనధికార ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకూ అనుమతికి క్యాబినెట్ ఆమోదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కీసరపల్లి గ్రామంలోని సర్వే నెం.29/8లోని 3.84 ఎకరాల భూమిని "కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం" కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎన్ఆర్ఈడీసీఏపీ(చీ=జుణజూ్రా)కి కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదించనుంది. నంద్యాల జిల్లా సంజామల మండలం నోస్సం గ్రామంలో 1500 ఎకరాలు భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం ఎన్ఆర్ఈడీసీఏపీకి కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదించనుంది. విశాఖపట్నం ఆనందపురం మండలం గుడిలోవ గ్రామంలో 18.57 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయింపుపై మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో ఏపీఎస్డీసీ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలపనుంది. డీఎస్‌డబ్ల్యూఎస్ (సవరణ) బిల్లు 2026ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అమరావతి మెరినా అభివృద్ధికి (పీపీపీ మోడల్) 33 సంవత్సరాల లీజు ప్రాతిపదికన, టెండర్లకు ఆహ్వానించింది. పీఎంఏవై గ్రామీణ్ 2.0లో యూనిట్ ఖర్చు రూ.2 లక్షల 39 వేలుగా నిర్ణయించి క్యాబినెట్ అంగీకారం తెలపనుంది. రామాయపట్నం పోర్ట్ అభివృద్ధి కార్పొరేషన్ రుణ పునర్వినియోగం, రాష్ట్ర హామీ, కంఫర్ట్ లెటర్ జారీ తదితర అంశాలపై మంత్రివర్గం చర్చించింది. ఎన్నికల ఓటర్ల జాబితా ప్రచురణకు ఏడాదికి 4 అర్హత తేదీలను కల్పించేందుకు సవరణ బిల్లుకు కేబినేట్ ఆమోదించింది. యాగంటి పీఎస్పీ (1000 ఎండబ్ల్యూ), రాజుపాలెం పీఎస్పీ (800 ఎండబ్ల్యూ) ప్రాజెక్టులను ఏపీ జెన్కో స్వతంత్రంగా అమలు చేయడానికి ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఏపి ట్రాన్స్‌కోలో కడప జోన్ పరిపాలన కోసం అసిస్టెంట్ సెక్రటరీ పోస్టు సృష్టి ప్రతిపాదనకు ఆమోదం తెలపనుంది. సుజ్లాన్ & యాక్సిస్ సంస్థల అభ్యర్థన మేరకు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల అమలు గడువును మరో 2 సంవత్సరాలు పొడిగిస్తూ మంత్రివర్గం నిర్ణయించింది.

## రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ గాడిన పడింది

-మొదటిపేజీ తరువాయి

ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు తమ ప్రభుత్వానికి అప్పగించారని గవర్నర్ గుర్తుచేశారు. "గత కొన్నేళ్ల ఆర్థిక ఒత్తిడి తీవ్ర అసమతుల్యతలను సృష్టించింది. అనేక రంగాల్లో గణనీయమైన అప్పులు పేరుకుపోయాయి. అయినా, ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి, రుణ వ్యయాలను తగ్గించడానికి, విశ్వసనీయతను తిరిగి సంపాదించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంది. స్వర్ణాంధ్ర దార్శనికతతో ముందుకు సాగుతున్నాం" అని ఆయన వివరించారు. ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా రాష్ట్ర ఆర్థిక పనితీరు మెరుగుపడిందని గవర్నర్ తెలిపారు. "2025-26 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (+ూణూ) గత ఏడాది రూ.15.91 లక్షల కోట్ల నుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగింది. ఇది 10.75 శాతం నామమాత్రపు వృద్ధి రేటును సూచిస్తోంది. రాష్ట్ర తలసరి ఆదాయం గతేడాది రూ.2.66 లక్షల నుంచి రూ.2.95 లక్షలకు పెరిగింది. వ్యవసాయ రంగంలో 7.83 శాతం, పరిశ్రమల రంగంలో 9.53 శాతం, సేవల రంగంలో 12.94 శాతం వృద్ధి సాధించాం" అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దుష్పరిపాలనపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసినట్లు గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజాధనం దుర్వినియోగం, పోలవరం ప్రాజెక్టును పట్టాలు తప్పించడం, విద్యుత్ రంగం విధ్వంసం, సహజ వనరుల దుర్వినియోగం, అవినీతిమయమైన ఎక్సైజ్ విధానాలు, శాంతిభద్రతల క్షీణతతో పాటు భవిష్యత్ రాజధాని అమరావతిని నాశనం చేసే లక్ష్యంతో చేసిన మూడు రాజధానుల ప్రతిపాదన వంటి అంశాలను ఈ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'సూపర్ సిక్స్' హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించామని, క్రమంగా పాలనను పునరుజ్జీవనం నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లామని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనే జాతీయ ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాన్ని 'సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన'దిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ పరివర్తన యజ్ఞంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. మన బలంపై విశ్వాసంతో, ఐక్య లక్ష్యంతో ఏపీ ముందుకు సాగుతోందని, ప్రతి పౌరుడూ గౌరవంగా, అవకాశాలతో జీవించే భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# ఖైరతాబాద్ లో పెరిగిన డివిజన్ లతో నాయకులు, కార్యకర్తలలో అయోమయం..

**ఖైరతాబాద్, ఫిబ్రవరి,11(సమయం న్యూస్ )** రాజధాని నగరంలో పెరిగిన డివిజన్ లతో నాయకుల, కార్యకర్తల్లో కొంత అయోమయంనెలకొంది. ముఖ్యంగా ఖైరతా బాద్నియోజకవర్గం పరిదిలో కొత్తగా ఏర్పడిన డివిజన్ లలో రాజకీయ పార్టీలు రాబోయే ఎన్నికలకు ఇప్పటి నుండే సన్నద్ధం అవుతున్నాయి. గతంలో ఆరు డివిజన్లు ఉండేవ ని, కొత్తగా కొన్నిచేరి పలు మార్పులు రావడంతో కొంత అయోమయంలో ఉన్నట్టు తెలుస్తుంది. పెరిగిన ఓటర్ల సంఖ్యకు తోడుగా కొత్త డివిజన్లు ఏర్పాటు అవ్వడం శోచనీ యమశీటున్నారు. అంతేకాకుండా రాజకీయాలలో ఎవరితో ఎవరు పొత్తు పెట్టుకుంటారో అని వారు మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ సారి రాబోయె బల్దియా ఎన్నికల్లో అదిక సీట్లు సాధించు కో వాలని రాజకీయపార్టీల వారు సమాలోచన చేస్తున్నారు. ఇకపై చేయి తమదేనని ఎవరికి వారు యమునాతీరన్నట్లు ఉన్నారు. కొద్ది నెలల్లో రాబోఉ బల్దియా ఎన్నికలకు ఇప్పటినుండే సర్వం సిద్ధశీచేసుకుశీటు న్నారు. ప్రస్తుతం ఖైరతాబాద్ నియోజకవర్గం పరిస్థితి ఇ లాఉంది. ఇక ప్రజలే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది.

# మహా శివరాత్రికి ఆలయాల ముస్తాబు.

**ఖైరతాబాద్, ఫిబ్రవరి, 11(సమయం న్యూస్ )** రా నున్న మహా శివరాత్రి కి ఖైరతాబాద్ నియోజకవర్గం పరిది లోని దేవలయాలు అంగరంగ వైబవశీగా ముస్తాబయాయి. రకరకాల రంగులు, విద్యుత్ దీపాలు వంటి వి చూడగానే కళ్ళు జిగేలు మనిపించేలా ఉన్నాయి. బస్తిల, కాలనీ లలో ఎక్కడ చూసిన ఆలయాలు కొట్టొచ్చినట్టు కని పిస్తున్నాయి. శివసప్తదేవాలయం, మహాశీకాలి దేవాలయశీ, గజ్జలమ్మఆలయం, దుర్గామాత ఆలయం, పోచమ్మదేవాలయశీ, కనకదుర్గదేవాలయం, ఎల్లమ్మదేవాలయం,నల్లపోచమ్మ ఆలయం, పెద్దమ్మదేవాలయం, బండనరసిశీమ్మస్వామిఆలయం ఎల్లమ్మదేవాలయం, మైసమ్మదేవాల యం, రేణుకఎల్లమ్మ ఆలయం తదితర దేవాలయాలు ముస్తాబయయి. దేవాలయాలకు వచ్చేభక్తులకు అన్నిఏ ర్పాట్లు చేయడం లో ఆల యాల నిర్వాహకులు, పూజారులు సిద్ధం అయ్యారు. మరో మూ డు,నాలుగు రోజుల్లో సిద్ధం అవుతున్నాయి. ఇందుకోసం బందోబస్తు కై స్థానికపోలీసులు సైతం సిద్ధమయ్యారు.

# ప్రకృతి సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహణ





**చేవెళ్ల,ఫిబ్రవరి:11:( సమయం న్యూస్) :** షాబాద్ మండల్ చిన్న సోలిపేట గ్రామ పంచాయతీ ఆవరణలో వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృ తి/సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీ రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ఏకలవ్య ఆర్గానిక్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రాజవర్ధన్ రైతులకు ప్రకృతి సేంద్రీయ వ్యవసాయ విధానాలపై సమగ్ర మార్గనిర్దేశం చేశారు. ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే వివిధ రకాల బీజామృతం, జీవామృతం, ఘనజీవామృతం మొదలగు ద్రావణాల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా తయారు చేసి చూపిస్తూ, వాటి ప్రయోజనాలను వివరించారు. రైతులు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రకృతి సేంద్రీయ వ్యవసాయం ద్వారా రైతులు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన పంటలను ఉత్పత్తి చేసి, ఆదాయాన్ని పెంచుకోవచ్చని కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్స్పున్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ శ్రీమతి సురేఖ, అసిస్టెంట్ మేనేజర్లు పవన్ కుమార్,భద్రయ్య, శ్వేత, సంధ్య, గ్రామ కార్యదర్శి శ్రీ రవికాంత్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గురుకులమా? నరకకూపమా

**టీచర్ తీరుతో విద్యార్థులకు భయం:**

**ఫిజిక్స్ టీచర్ అరుణను సస్పెండ్ చేయాలి ."ఎస్ఎఫ్ఐ డిమాండ్ "**

**టీచర్ టార్చర్ భరించలేక విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం**







**చేవెళ్ల ,ఫిబ్రవరి :11 ( సమయం న్యూస్) :** షాబాద్ మండల పరిధిలోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు బి అఖిల సాయి, హర్షినిలను మానసికంగా వేధిస్తున్న ఫిజిక్స్ టీచర్ , టీచర్ టార్చర్ భరించలేక విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం గుట్టు చప్పుడు కాకుండా షాద్నగర్ ఆసుపత్రికి తరలింపు అసలు నిజాన్ని దాచే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు అక్కడకు వచ్చి విషయం తెలుసుకున్న తర్వాత ఫిజిక్స్ టీచర్ అరుణను వెంటనే సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ ,చేవెళ్ల మండల కార్యదర్శి చందు, మాట్లాడుతూ విద్యాబుద్ధ నేర్పాల్సిన టీచర్ మానసికంగా వేధించడం వల్ల విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ పాఠశాలను తనిఖీ చేసి విషయం తెలుసుకొని ఫిజిక్స్ టీచర్ అరుణను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మనీ గౌడ్, బాలు ,పాల్గొన్నారు.

# ఎలక్షన్ సరళి, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలన

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS.
- జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికలు.
- ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు



**నారాయణపేట, ఫిబ్రవరి,11(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు నారాయణపేట, మక్తల్, కోస్గి , మద్దూర్ నాల్గు మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ తెలిపారు. బుధవారం రోజు మక్తల్ లోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో, గార్లపల్లి లో మరియు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,గ్రానా గర్ల్స్ హై స్కూల్లో నీ పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్త్ ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ స్వయంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా శాంతియుత వాతావరణం మున్సిపల్ ఎన్నికలు కొనసాగేలా చూడాలని అలాగే పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. మున్సిపల్ ఎన్నికలు సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని ఆయన తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హై అలర్ట్‌లో కొనసాగాలని,శాంతి--భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు డీఎస్పీ మహేష్, సీఐ లు శివశంకర్, రవి బాబు, రామ్ లాల్, ఎస్సైలు నరేష్,వెంకటేశ్వర్లు, భాగ్య లక్ష్మి రెడ్డి, బిజూ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్. ఐ. ఎన్ ను సందర్శించిన కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల విద్యార్థులు

- విద్యార్థులకు సెమినార్ ద్వారా వివరించిన
- ఎన్. ఐ. ఎన్ శస్త్ర వేత్త డాక్టర్. జె.శ్రీనివాస్ రావు,స్పోర్ట్స్ సైంటిస్ట్ డా.చెన్నకేశవరెడ్డి







**హైదరాబాద్, ఫిబ్రవరి,11(సమయం న్యూస్) :** కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల లైఫ్ సైన్సెస్ విద్యార్థులు కళాశాల జంతు మరియు వృక్ష శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రతిష్టాత్మక జాతీయ పోషకాహార సంస్థ (ఎన్. ఐ. ఎన్),ఇఫ్లూ విశ్వ విద్యాలయం మరియు ఉస్మానియా విశ్వ విద్యాలయం వృక్ష, జంతు శాస్త్ర విభాగాల్ని ఫీల్డ్ వర్క్ లో భాగంగా సందర్శించారు. ఎన్. ఐ. ఎన్ శాస్త్ర వేత్త డా. జె. శ్రీనివాసరావు పోషకాహార లోపం, ఎనీమియా, స్థూల కాయం, వంటి ఆరోగ్య సమస్యలకు గల కారణాలు, నివారణ చర్యల్ని విద్యార్థులకు సెమినార్ ద్వారా వివరించారు. అదేవిధంగా స్పోర్ట్స్ సైంటిస్ట్ డా. చెన్నకేశవ రెడ్డి క్రీడాకారుల శరీరం లోని కండరాలు, కొవ్వు పదార్థం, అవయవాలు, ఎముకల నిర్దేశిత శాతాన్ని, బి. ఓ డి -పి ఓ. డి యంత్రం ద్వారా వాటిని గణించే విధానాన్ని వివరించారు. ఇంకా లంగ్స్ ఫంక్షనింగ్ యంత్రం, స్పైరోమీటర్, ఫీల్డ్ టెస్టింగ్ మెషిన్, ఎనర్జీ ఎక్స్పెండిచర్ టెస్ట్, ఆక్టివిటీ బేస్డ్ ఎనర్జీ టెస్ట్, లంగ్ కెపాసిటీ, బాడీ మాస్ ఇండెక్స్, శరీరంలో ఉండాల్సిన నీటి శాతం వంటి ఆసక్తికర విషయాల్ని తెలియ జేశారు. ప్రతి వ్యక్తికీ రోజుకు కనీసం 6 నుండి 8 గంటల నిద్ర తప్పనిసరి అన్నారు. అనంతరం విద్యార్థులు ఎన్.ఐ. ఎన్ లో గల న్యూట్రిషన్ మ్యూజియంను సందర్శించి వివిధ ఆహార పదార్థాల పోషక విలువలు, వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులు ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ)ను కూడా సందర్శించి అక్కడ పనిచేస్తున్న ప్రొఫెసర్ల ద్వారా ఆంగ్ల భాషలో వస్తున్న అధునాతన ధోరణుల్ని తెలుసుకున్నారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం వృక్ష శాస్త్ర విభాగాన్ని సందర్శించి ప్రొఫెసర్ కిరణ్ కుమార్ ద్వారా టిష్యూ కల్చర్ పద్ధతుల గూర్చి తెలుసుకున్నారు మరియు హెర్బేరియం, బొటానికల్ గార్డెన్ లను సందర్శించారు. జంతు శాస్త్ర విభాగపు నేచురల్ హిస్టరీ మ్యూజి యంను సందర్శించి సమున్నత విషయ పరిజ్ఞానాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్లు రఫియా ఖానం, డా. ఆర్. శ్రీనివాస్, జంతు శాస్త్ర అధ్యాపకులు రమేష్, మురళి మరియు అధ్యాపకులు టి. రమేష్, బాలమణి, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్షేత్ర పర్యటన విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదాన్ని పెంచడానికి ఎంతగానో తోడ్పడిందని ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను కించపరచవద్దు

**కోర్టు వ్యాఖ్యలపై కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర అభ్యంతరం**



స్వరాష్ట్ర సాధన కోసం పద్నాలుగేళ్ల పాటు సాగిన ఉజ్వల పోరాటంలో తమ జీవితాలను ధారపోసిన తెలంగాణ ఉద్యమకారుల పట్ల గౌరవనీయ హైకోర్టు చేసినట్లుగా వస్తున్న వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు వేలాది మంది ఉద్యమకారుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

స్వాతంత్ర్య పోరాటానికి సమానమైన ఉద్యమం తెలంగాణ ఉద్యమం.

"ఇంటి స్థలం, పింఛను ఇవ్వడానికి మీరేమైనా స్వాతంత్ర్య సమరయోధులా?" అని న్యాయస్థానం ప్రశ్నించడం ఉద్యమకారుల త్యాగాలను తక్కువ చేసి చూపడమే. 1969 నుండి 2014 వరకు సాగిన పోరాటం ఆధిపత్య పరాయి పాలన నుండి విముక్తి కోసం, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటం. ప్రాణాలకు తెగించి కొట్లాడిన ఉద్యమకారుల త్యాగాలను "బిక్ష"గా చూడటం సరైనది కాదు. ఎన్నికల హామీలు రాజ్యాంగబద్ధమైన హక్కు

ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలు కేవలం ఓట్ల కోసం మాత్రమే కావు. అవి ఒక సామాజిక వర్గానికి లేదా బాధ్యతాయుతమైన పౌరులకు ఇచ్చే భరోసా. ప్రత్యేక రాష్ట్రంలో తమ బతుకులు మారుతాయని ఆశించడంలో తప్పు లేదు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరడం ప్రతి ఉద్యమకారుడి రాజ్యాంగబద్ధమైన హక్కు.

"ప్రభుత్వం ఎంతమందికని ఇవ్వగలుగుతుంది?" అన్న ప్రశ్న తగదు. అసలు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందే నీళ్లు, నిధులు, నియామకా కోసం. ఉద్యమకారుల పోరాటం వల్లే నేడు రాష్ట్ర ఖజానాకు ఆదాయం వస్తోంది, వేల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాష్ట్రం ఏర్పడటానికి మూలకారకులైన వారి సంక్షేమాన్ని చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

**న్యాయస్థానాలకు విజ్ఞప్తి:** తెలంగాణ ఉద్యమకారులను కేవలం "లబ్ధిదారులు"గా చూడటం మానుకోవాలని, వారు ఈ రాష్ట్ర నిర్మాతలని పాండురంగా రెడ్డి గుర్తు చేశారు. కోర్టులు చట్టాలను గౌరవించడమే కాకుండా, ప్రజల సెంటిమెంట్లను మరియు చారిత్రక నేపథ్యాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి చేటు చేస్తాయని, తెలంగాణ సమాజం వీటిని సమర్థించదని ఆయన స్పష్టం చేశారు. న్యాయస్థానాలు, న్యాయమూర్తులు మరియు న్యాయవాదులు ఉద్యమకారులకు అండగా నిలవాలని ఆయన కోరారు.

# బాలికల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యక్రమం





**చేవెళ్ల ,ఫిబ్రవరి :11 ( సమయం న్యూస్) :** షాబాద్ మండల్ తాళ్లపల్లి జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్లో వెల్స్పున్ కంపెనీ , నవజీవన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థినిలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అందులో భాగంగా కంప్లీట్ బ్లడ్ పిక్చర్, హిమోగ్లోబిన్, థైరాయిడ్, హైటు ,బరువు, మొదలగు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 110 మంది బాలికను పాల్గొని రక్త పరీక్షలు చేయించుకున్నారు. వెల్స్ పాన్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ శ్రీమతి కే సురేఖ గారు మాట్లాడుతూ బాలికలకు హిమోగ్లోబిన్ తక్కువ శాతం ఉన్న ,థైరాయిడ్ ఉన్న వారికి, వెల్స్ పాన్ ఫౌండేషన్ వారి సహకారంతో మందులు, సూచనలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ హాస్పటల్ డాక్టర్ శ్రీ సుధీర్ చార్లెస్, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ స్వాతి మాణిక్యం గౌడ్, తాళ్లపల్లి ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ కిరణ్మయి, ఉపాధ్యాయ బృందం,కేజీబీవీ హెచ్ఎం కృష్ణకుమారి, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, పవన్ కుమార్, హాస్పటల్ సిబ్బంది, వెల్స్పున్ ఫౌండేషన్ సిబ్బంది,వార్డు మెంబర్ మాధవ్ చారి,గ్రామస్తులు ప్రకాష్ నరేష్ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లాలోని 5 మునిసిపాలిటీలలో మొత్తం పోలింగ్ 82.50 శాతం నమోది




**ఖమ్మం, ఫిబ్రవరి 11: ( సమయం న్యూస్ ) :** మునిసిపల్ ఎన్నికల పోలింగ్ ఖమ్మం జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 5 మున్సిపాలిటీలలోని 116 వార్డులకు జరిగిన పోలింగ్ లో మొత్తం 82.50 శాతం ఓటింగ్ నమోదైందని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 15.37 శాతం, 11 గంటల వరకు 37.10 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 59.41 శాతం పోలింగ్ నమోదైందని, సాయంత్రం 3 గంటల వరకు 72.93 శాతం పోలింగ్ నమోదైందని, 5 గంటల వరకు 82.30 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, మొత్తంగా ఖమ్మం జిల్లాలో 1,41,875 మంది ఓటర్లకు గాను 117043 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోగా, ఇందులో 55,506 మంది పురుష ఓటర్లు, 61,520 మంది మహిళా ఓటర్లు, 17 మంది ఇతరులు ఉన్నారు. మొత్తంగా జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 82.50 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. పోలింగ్ జరిగిన ఏదులాపురం మున్సిపాలిటీలో 85.45 శాతం, వైరా మున్సిపాలిటీలో 83.71 శాతం,
సత్తుపల్లి మున్సిపాలిటీలో 77.81 శాతం,
కల్లూరు మున్సిపాలిటీలో 87.08 శాతం,
మధిర మున్సిపాలిటీలో 78.19 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు.

పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా కలెక్టరెట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పురపాలక ఎన్నికల్లో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను తనిఖీ చేసి ఓటింగ్ సరళిని పరిశీలించి, పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు కల్పించిన వసతులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎన్నికల సాధారణ పరిశీలకులు పవన్ కుమార్ కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించారు.

వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ లో డిఆర్ఓ పద్మశ్రీ, సిపిఓ శ్రీనివాస్, టెక్నికల్ మేనేజర్ హనుమా చారి, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

- తుది పోలింగ్ శాతం 73.60% నమోదు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం , ఫిబ్రవరి 11 :( సమయం న్యూస్ )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీలకు సంబంధించిన 2వ సాధారణ ఎన్నికల పోలింగ్ ఈ రోజు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, అశ్వరావుపేట మరియు ఇల్లందు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 106 వార్డులకు పోలింగ్ నిర్వహించబడింది. ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా కొనసాగిందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,85,348 మంది ఓటర్లలో 1,36,423 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 73.60 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. పురుష ఓటర్లలో 73.70 శాతం, మహిళా ఓటర్లలో 73.51 శాతం, ఇతర వర్గాల్లో 78.95 శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. ప్రజలు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఆనందకరమని కలెక్టర్ అన్నారు. మున్సిపాలిటీ వారీగా పరిశీలిస్తే అశ్వరావుపేట మున్సిపాలిటీలో 16,830 మంది ఓటర్లలో 12,849 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 76.28 శాతం పోలింగ్ నమోదు కాగా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1,34,775 మంది ఓటర్లలో 1,00,453 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 74.53 శాతం పోలింగ్ నమోదైంది. ఇల్లందు మున్సిపాలిటీలో 33,723 మంది ఓటర్లలో 23,121 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 68.56 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిందని, పోలింగ్ ముగిసే సమయానికి కేంద్రాల వద్ద క్యూలో ఉన్న ప్రతి ఓటరికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించినట్లు పేర్కొన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికార యంత్రాంగం, పోలీస్ సిబ్బంది మరియు ప్రజలందరికీ జిల్లా ఎన్నికల అధికారి కృతజ్ఞతలు తెలిపారు.




## పేద ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే నాయిని..
- రూ. 1.59 కోట్ల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..
- హనుమకొండ, కాజీపేట మండలాల లబ్ధిదారులకు చేయూత..
- పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం
- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా కొండంత అండగా నిలుస్తోందని

**హన్మకొండ ఫిబ్రవరి11( సమయం న్యూస్) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. హనుమకొండ గోకుల్ నగర్ లోని అంబేద్కర్ భవన్‌లో బుధవారం హనుమకొండ మరియు కాజీపేట మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గారు మొత్తం 159 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1,59,18,444 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఆడబిడ్డల వివాహాల కోసం తల్లిదండ్రులు అప్పుల పాలు కాకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. గతంలో పెళ్లిళ్లు చేయాలంటే పేదలు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ పథకం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా ఆర్థిక సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హుడికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులతో ముచ్చటించిన ఎమ్మెల్యే, ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, మండల స్థాయి అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెత్త తరలింపు వాహన కదలికల పై దృష్టి సారించండి

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- ఐసిసిసి ను ఆకస్మికం గా సందర్శించి చెత్త తరలింపు వాహన సమాచార పరిశీలన.....
- మల వ్యర్థాలు బహిరంగం గా డంప్ చేస్తే జరిమానాలు....

**వరంగల్ ఫిబ్రవరి 11( సమయం న్యూస్) :** చెత్త తరలింపు వాహన కదలికల పై దృష్టి సారించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోగల ఐసిసిసి ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి చెత్త తరలింపు వాహన సంబంధ సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకొని సమర్ధవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ స్వచ్ఛ ఆటోల పని తీరు ను అడిగి తెలుసుకొని స్వచ్ఛ ఆటోలు ఏ ప్రాంతం లో నైనా 30 నిమిషాల కంటే ఎక్కువ సమయం ఒకే చోట నిలిపి ఉన్నట్లు సూచించినా, అనివార్య కారణాల వల్ల రూట్ ఆప్టిమైజేషన్, మ్యాపింగ్ లో ఏమైనా సమస్యలు ఏర్పడితే రూట్ క్యాంపియన్సీ రిపోర్ట్ ప్రకారం స్థానికంగా విధులు నిర్వహించే సానిటరీ ఇన్స్పెక్టర్, డ్రైవర్ లకు సమాచారం అందజేసి అందుకు గల కారణాలను రిమార్క్ కాలమ్ లో నమోదు చేయాలని, సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లలో చెత్త ను వేయడం, తరలించడానికి ఎంత సమయం పడుతుందని? ఎన్ని ట్రిప్పులు వేస్తున్నాయో రెగ్యులర్ గా నమోదు చేస్తూ మానిటరింగ్ చేయాలని ఎఫ్ ఎస్ టి పి కి మల వ్యర్థాలను తరలించే వాహనాలు ఏటు వైపు వెళుతున్నాయో పరిశీలించాలని సూపర్ వైజర్ లకు ఫోన్ ద్వారా సమాచారం అందజేసి అట్టి వాహనాల కదలికల మానిటరింగ్ నిర్వహించాలని బహిరంగం గా మల వ్యర్థాలను డంప్ చేస్తే సంబంధిత వాహన యాజమాన్యానికి పెనాల్టీ విధించాలని చెత్త తరలింపు ట్రాక్టర్ లు టిప్పర్ లు డంపర్ ప్లెషర్ లు రాంపూర్ డంప్ యార్డు కు వెళుతున్నాయో లేదో నిత్యం పర్యవేక్షించాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఐసిసిసి ఇంచార్జి తేజస్వి ఐ టి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు మున్సిపల్ చైర్మన్ సీటును బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం



**తాండూరు, మున్సిపల్, ఫిబ్రవరి,11(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ చైర్మన్ సీటును బీఆర్ఎస్ పార్టీ చేసుకోవడం ఖాయమని ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలోని 36 వార్డుల్లో కొనసాగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. ప్రభుత్వ కాలేజీ వద్ద ఆయన మాట్లాడుతూ..తాండూరులో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అని అన్నారు. 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి ప్రజలు ఓటు రూపంలో తమ కోపాన్ని చూపించబోతున్నారని అన్నారు. ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ ఖేల్ ఖతం అవుతుందని అన్నారు. మరోవైపు పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న ప్రతిపక్ష నాయకులను పైలెట్ రేవంత్ రెడ్డి పలకరించి అల్ ది బెస్ట్ చెప్పారు. రోహిత్ రెడ్డి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, నాయకులు శ్రీనివాస్ చారి తదితరులు ఉన్నారు.

## పోలింగ్ బూత్ లను పరిశీలించిన జిల్లా ఎస్పీ-స్నేహా మెహ్రా



**వికారాబాద్, ఫిబ్రవరి,11(సమయం న్యూస్) :** జిల్లాలో జరుగుతున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ వికారాబాద్ పట్టణంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలైన కొత్తగాడి మరియు అల్లంపల్లి ప్రాంతాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాటు మరియు పోలీస్ బందోబస్తును ఎస్పీ సమీక్షించారు. ఓటింగ్ ప్రశాంతంగా పూర్తి అయ్యేవరకు అప్రమత్తం గా ఉండాలని, సంబంధిత పోలీస్ అధికారులకు సూచనలు జారీ చేశారు. జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఎన్నికల కోడ్ ఉంటుంది అని, కావున ప్రతి ఒక్కరు ఎంసీసీ నిబంధనలు పాటించాలని ఎస్పీ ఇట్టి సందర్బంగా తెలియజేయడం జరిగింది.

## కుమారుడితో సహా ఓటు హక్కు వినియోగించుకున్న చీఫ్ విప్ డాక్టర్. పట్నం మహేందర్ రెడ్డి





**తాండూరు మున్సిపల్, ఫిబ్రవరి,11(సమయం న్యూస్) :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని మున్సిపాల్టీలు అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పక్కా అని తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం తాండూరు పట్టణం 28వ వార్డులోని పోలింగ్ కేంద్రంలో చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కుమారుడు యువనేత పట్నం రినీష్ రెడ్డితో కలిసి ఓటుహక్కును వినియోగిం చుకున్నారు

## 12వ వార్డులో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియెగించుకున్నతాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు మున్సిపల్, ఫిబ్రవరి,11(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 36 వార్డులు గెలవబోతున్నామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బుధవారం 12వ వార్డులో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. అభివృద్ధి కోసం అందురు ఓటు వేయాలని అన్నారు.

## తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్



**వికారాబాద్, ఫిబ్రవరి,11(సమయం న్యూస్) :** మునిసిపల్ ఎన్నికలలో భాగంగా వార్డు నంబర్ 6, పోలింగ్ స్టేషన్ 15 ద్వారా తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును బుధవారం వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్.

## జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

**జీహెచ్ఎంసీ, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ లను కార్పొరేషన్లుగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు**



జీహెచ్ఎంసీ కార్పొరేషన్ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్
సైబరాబాద్ కార్పొరేషన్ కమిషనర్‌గా శ్రీజన
మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కమిషనర్‌గా వినయ్ కృష్ణా రెడ్డిలను నియమించిన ప్రభుత్వం
వీరితో సహా 10 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ
సింగరేణి సిఎండీగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం...!!!

## భూపాలపల్లి మున్సిపాలిటీలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ.

- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ.

**భూపాల పల్లి ఫిబ్రవరి11( సమయం న్యూస్) :** భూపాలపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం జడ్పి ఉన్నత పాఠశాల, హనుమాన్ నగర్‌లోని మాస్టర్ మైండ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి సందర్శించి ఏర్పాట్లు, ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 52,726 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని తెలిపారు. వీరిలో 26,786 మంది పురుషులు, 25,936 మంది మహిళలు, ఇతరులు 4 మంది ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం 30 వార్డులకు 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం 104 మంది ప్రెసైడింగ్ అధికారులు, 104 మంది అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులు, 312 మంది ఇతర పోలింగ్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించి వెబ్‌కాస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. 86 పోలింగ్ కేంద్రాల్లో 149 వెబ్‌కాస్టింగ్ యూనిట్ల ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. కొన్ని కేంద్రాల్లో లోపల మరియు బయట రెండు చోట్లా వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా కొనసాగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసు, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల ప్రకారంగానే విధులు నిర్వహిస్తున్న వారికి రెమ్యూనరేషన్ చెల్లింపు.

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాల పల్లి ఫిబ్రవరి11( సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి రెమ్యూనరేషన్ కమీషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉత్తర్వులు మేరకు అందచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల విధుల్లో నియమితులైన అధికారులకు చెల్లించబడే పారితోషికం ఉత్తర్వులు ప్రకారం చెల్లింపు చేసినట్లు తెలిపారు. పారితోషికం విషయంలో ఎవరికైనా సందేహం ఉంటే కమీషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ కు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

# పరకాల లో పోలింగ్ ప్రశాంతం

- 22 వార్డులకు పోలింగ్ నిర్వహణ
- పోలింగ్ 80.16 శాతం నమోదు
- హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్
- పరకాల లోని పలు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పరకాల ఫిబ్రవరి11( సమయం న్యూస్).** హనుమకొండ జిల్లాలోని పరకాల మున్సిపాలిటీ లో 22 వార్డు స్థానాలకు గాను బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పరకాల మున్సిపాలిటీ పరిధిలో 44 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ సాగింది. ఆయా వార్డుల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డు స్థానాలకు గాను 44 పోలింగ్ కేంద్రాలలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా సాగినట్లు హనుమ కొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. పోలింగ్ 80.16 శాతం నమోదయినట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ 13 వార్డులను సమస్యాత్మక ంగా గుర్తించామని, వీటి పరిధిలో 26 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా సాగేందుకు మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వంద శాతం వెబ్ కాస్టింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా పోలింగ్ కొనసాగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 26,784 ఓటర్లు ఉండగా 21469 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. ఉదయం 9 గంటల వరకు 2589 ఓటర్లు ఓటు వేయగా (9.67 శాతం), ఉదయం 11 గంటల వరకు 5904 మంది ఓటర్లు (22.04 శాతం), మధ్యాహ్నం ఒంటిగంట వరకు 14333 మంది ఓటర్లు(53.51 శాతం), మధ్యాహ్నం 3 గంటల వరకు 18789 ఓటర్లు ( 70.15శాతం ), సాయంత్రం ఐదు గంటల వరకు 21469 ఓటర్లు ఓటు వేయగా పోలింగ్ 80.16 శాతంగా నమోదయింది.

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. వెలమవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో (మూడో వార్డు)ఆరో పోలింగ్ కేంద్రాన్ని.. మోడల్ పోలింగ్ కేంద్రంగా అధికారులు ఏర్పాటు చేయగా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్.రవి పరిశీలించారు. మోడల్ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాజిపేటలోని ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటుచేసిన 11, 12 పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సందర్శించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో కొనసాగిన పోలింగ్ ప్రక్రియ గురించి కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా అధికారులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ తో పాటు పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, పరకాల మున్సిపాలిటీ కమిషనర్ అంజయ్య, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపిడీవో రవీందర్, ఇతర అధికారులు ఉన్నారు.

**పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివ కుమార్ నాయుడు**

రెండో సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా పరకాలలో పోలింగ్ ప్రక్రియ ను జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు కె. శివకుమార్ నాయుడు పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లోని పోలింగ్ కేంద్రాలు, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**స్ట్రాంగ్ రూమ్ కు బ్యాలెట్ బాక్స్ లు, పోలింగ్ సామగ్రి తరలింపు**

పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని పరకాల లోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ కు పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు తరలించారు. 22 వార్డుల సంబంధించి 44 పోలింగ్ కేంద్రాల వారీగా బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామగ్రితో ఎన్నికల సిబ్బంది స్ట్రాంగ్ రూమ్ నకు చేరుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేశారు. ఇక్కడే ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద ఈనెల 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది.

# వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా మున్సిపాలిటీ ఎన్నికలు

- నర్సంపేట మున్సిపాలిటీలో పోలింగ్ 85.21 శాతం
- వర్ధన్నపేట మున్సిపాలిటీలో పోలింగ్ 86.23 శాతంగా నమోదు
- వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్:ఫిబ్రవరి11( సమయం న్యూస్) :** వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీలలో బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీలోని 30 వార్డులకు సంబంధించిన 60 పోలింగ్ కేంద్రాలలో 85.21 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 40,968 మంది ఓటర్లలో 34,908 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. వర్ధన్నపేట మున్సిపాలిటీలోని 12 వార్డుల పరిధిలో ఉన్న 20 పోలింగ్ కేంద్రాలలో 86.23 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 10,526 మంది ఓటర్లలో 9,077 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని వెల్లడించారు. రెండు మున్సిపాలిటీలలోని మొత్తం 80 పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించినట్లు తెలిపారు. గుర్తించిన ఆరు సమస్యాత్మక పోలింగ్ ప్రాంతాలలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు 17 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు చెప్పారు. పోలింగ్ ముగిసిన అనంతరం నర్సంపేట మున్సిపాలిటీకి చెందిన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. అదేవిధంగా వర్ధన్నపేట మున్సిపాలిటీకి చెందిన బ్యాలెట్ బాక్సులు మరియు పోలింగ్ సామగ్రిని సంబంధిత వర్ధన్నపేట మునిసిపల్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్‌కు భద్రతా ఏర్పాట్ల నడుమ సురక్షితంగా చేర్చినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన ఎన్నికల సిబ్బంది, పోలీసు శాఖ, అధికారులు మరియు ముఖ్యంగా ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములైన ఓటర్లకు జిల్లా ఎన్నికల అధికారి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసేలా అధిక శాతం పోలింగ్ నమోదు కావడం సంతోషకరమని కలెక్టర్ పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలోని రెండు మున్సిపాలిటీలైన నర్సంపేట, వర్ధన్నపేటలలో జరిగిన ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీకి సంబంధించి 30 వార్డులు ఉండగా 60 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ 85.21 శాతం, అదేవిధంగా వర్ధన్నపేట మున్సిపాలిటీకి 86.23 పోలింగ్ శాతం నమోదైనట్లు వెల్లడించారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఓటర్లు 40968 మంది ఉండగా 34908 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగి ంచుకున్నారని తెలిపారు. అదేవిధంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 12 వార్డులలో 20 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ 10526 మంది ఓటర్లు ఉండగా ఎన్నికలలో 9077 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. రెండు మున్సిపాలిటీల లోని మొత్తం 80 పోలింగ్ కేంద్రాలలో సిసీ కెమెరాలను ఏర్పాటు చేసి కలెక్టరేట్ నుండి పోలింగ్ ప్రక్రియ ను వెబ్ కాస్టింగ్ ద్వారా నిశితంగా పరిశీలించారు. ఆరు సమస్యాత్మక పోలింగ్ లొకేషన్లలో పోలింగ్ ప్రశాంతంగా సాగేందుకు 17మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీ వార్డులలో పోలింగ్ నిర్వహణ అనంతరం బ్యాలెట్ బాక్సను, పోలింగ్ సామగ్రి ని నర్సంపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కు బ్యాలెట్ బాక్స్ లు, పోలింగ్ సామగ్రి ని పోలింగ్ కేంద్రాలకు నుండి పోలీస్ భద్రత మధ్య తరలించారు.

# ఎంపీ, ఎమ్మెల్యేల పెన్షన్ల వెనుక ఉన్న అసలు నిజాలు కాని ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి

**హైదరాబాద్ ఫిబ్రవరి11( సమయం న్యూస్) :** వందల కోట్ల ఆస్తులున్న నాయకులు కూడా నెలకు వేలల్లో పెన్షన్ తీసుకోవడం 20-30 ఏళ్లు కష్టపడే ఉద్యోగులకు పెన్షన్ లేకపోవడం, కేవలం 5 ఏళ్లు పదవిలో ఉండే నాయకులకు జీవితకాల పెన్షన్ ఉండటంపై అసహనం వ్యక్తమవుతోంది. ప్రజాప్రతినిధుల (ఎంపీలు, ఎమ్మెల్యేలు) జీతభత్యాలు మరియు పెన్షన్ల విషయంలో మీరు వ్యక్తం చేసిన ఆందోళన ప్రస్తుతం సమాజంలో చాలా పెద్ద చర్చనీయాంశంగా ఉంది

**ఎంపీ, ఎమ్మెల్యేల పెన్షన్ల వెనుక ఉన్న అసలు నిజాలు**

సాధారణ ప్రభుత్వ ఉద్యోగులకు, రాజకీయ నాయకులకు పెన్షన్ విషయంలో ఉన్న ప్రధాన వ్యత్యాసాలు ఇవే: **డబుల్ పెన్షన్ నిజామేనా?:** అవును, ఇది నిజం . ఒక వ్యక్తి గతంలో ఎమ్మెల్యేగా పనిచేసి, ఆ తర్వాత ఎంపీగా ఎన్నికైతే, అతను ఎమ్మెల్యే పెన్షన్ మరియు ఎంపీ పెన్షన్ రెండింటినీ పొందే అవకాశం ఉంది. అలాగే, ఒకటి కంటే ఎక్కువసార్లు గెలిస్తే, కొన్ని రాష్ట్రాల్లో ప్రతి టర్మ్‌కు అదనపు పెన్షన్ (ఇంక్రిమెంట్ రూపంలో) కూడా ఉంటుంది.

**సర్వీస్ కాలంతో సంబంధం లేదు:** ప్రభుత్వ ఉద్యోగి కనీసం 10 నుండి 20 ఏళ్లు పనిచేస్తేనే పెన్షన్‌కు అర్హత సాధిస్తారు. కానీ, ఒక ఎమ్మెల్యే లేదా ఎంపీ ఒక్క రోజు పదవిలో ఉన్నా, వారు జీవితకాల పెన్షన్‌కు అర్హులవుతారు.

**జీతాల పెంపు :** ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ (ౡ=జ) లేదా డిఏ (ణూ) పెరగడానికి ఏళ్ల తరబడి సమయం పడుతుంది. కానీ, ప్రజాప్రతినిధుల జీతాలను వారే అసెంబ్లీలో లేదా పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేసుకుని పెంచుకునే అధికారం కలిగి ఉంటారు.

**ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి /..** ప్రభుత్వ ఉద్యోగులు ఆవేదన చెందడానికి ప్రధాన కారణం పాత పెన్షన్ స్కీమ్ (ౖూ) రద్దు కావడం:1.- చీూ (చీఱశీఱఖ్రీ ౖావఅంఱశీఅ ౕాఎర్వఎ 2004 తర్వాత చేరిన ఉద్యోగులకు పెన్షన్ గ్యారెంటీ లేదు. ఇది మార్కెట్ ఒడిదుడుకులపై ఆధారపడి ఉంటుంది.

**2.- అన్యాయం అనే భావన:** తమకు పెన్షన్ ఇవ్వడానికి నిధులు లేవని చెప్పే ప్రభుత్వాలు, నాయకులకు మాత్రం భారీగా పెన్షన్లు ఇవ్వడం "ద్వంద్వ ప్రమాణం" (ణశీబఎశ్రీవ ళ్ఖఅఖ్ఱతీస) అని ఉద్యోగుల వాదన.

**మార్పు దిశగా కొన్ని అడుగులు** కొన్ని రాష్ట్రాల్లో ఈ విధానంపై ప్రజల నుండి వ్యతిరేకత రావడంతో మార్పులు మొదలయ్యాయి

**పంజాబ్ ఉదాహరణ :** పంజాబ్ ప్రభుత్వం "ఒక్క ఎమ్మెల్యేకు ఒకే పెన్షన్" (ౕాఅవ మీూ-ౕాఅవ ౖావఅంఱశీఅ) విధానాన్ని అమలులోకి తెచ్చింది. అంటే ఎన్నిసార్లు గెలిచినా ఒకే పెన్షన్ వస్తుంది. డబుల్ పెన్షన్ పొందే అవకాశం ఉన్న అతి నిరుపేద నాయకులు నాయకులు కె. చంద్రశేఖర్ రావు (ఖజ=): ఈయన గతంలో పలుమార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా, మరియు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నిబంధనల ప్రకారం ఈయనకు రాష్ట్ర పెన్షన్ తో పాటు ఎంపీ పెన్షన్ కూడా వచ్చే అవకాశం ఉంది.

నారా చంద్రబాబు నాయుడు: ఈయన గతంలో కేంద్ర రాజకీయాల్లో లేనప్పటికీ, ఒకవేళ భవిష్యత్తులో లేదా గతంలో ఉన్న పదవుల రీత్యా (ఎమ్మెల్యేగా సుదీర్ఘ కాలం) అత్యధిక పెన్షన్ పొందే వారిలో ఉంటారు.

చిరంజీవి (మెగాస్టార్): ఈయన గతంలో ఎమ్మెల్యేగా మరియు రాజ్యసభ ఎంపీగా పనిచేశారు. సామాజిక మాధ్యమాల్లో మరియు కొన్ని వార్తా వీడియోల్లో ఈయన పేరు కూడా డబుల్ పెన్షన్ చర్చల్లో తరచుగా వినిపిస్తుంది.

నడెండ్ల భాస్కర్ రావు : మాజీ ముఖ్యమంత్రి మరియు మాజీ ఎంపీ. ఈయన కూడా రెండు రకాల పెన్షన్లకు అర్హులు. టి.జి. వెంకటేష్: ఎమ్మెల్యేగా మరియు ఎంపీగా పనిచేశారు. ఇలాంటి పారిశ్రామికవేత్తలు/ధనవంతులైన నాయకులు కూడా పెన్షన్ తీసుకోవడంపై ప్రజల్లో విమర్శలు ఉన్నాయి.

కోర్టుల్లో కేసులు : పలువురు సామాజిక కార్యకర్తలు ఈ డబుల్ పెన్షన్ విధానాన్ని సవాలు చేస్తూ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు.

గమనిక:

రాజకీయ నాయకులకు పెన్షన్ అనేది వారి సేవకు గుర్తింపుగా ఇచ్చేది కాకుండా, అది ప్రజల పన్నుల డబ్బు అని, అందులో పారదర్శకత ఉండాలని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# పారిశుద్ధ్య జవాన్ లు నిబద్ధతగా విధి నిర్వహణ చేపట్టాలి

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- సమర్ధవంత విధి నిర్వహణ పై జవాన్ లకు దిశా నిర్దేశం...
- కమిషనర్ తో కలిసి సమావేశం లో పాల్గొన్న మేయర్....



**వరంగల్ ఫిబ్రవరి 11( సమయం న్యూస్) :** జవాన్ లు నిబద్ధతగా విధి నిర్వహణ చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో సానిటరీ జవాన్ లతో ఏర్పాటు చేసిన సమావేశం నకు కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్ధవంతం గా విధి నిర్వహణ చేపట్టుటకు తగు సూచనలు చేశారు. మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ లో జవాన్ల పనితీరుకు జవాబు దారి తనం అత్యవసరం అని జవాన్ లకు క్షేత్ర స్థాయి లో పక్కా గా ఉ ద్యోగ నిర్వహణకు విధి విధానాలతో కూడుకున్న ప్రోఫార్మా ద్వారా లాగ్ బుక్ తయారుచేసి అందజేయాలని ఉద్యోగ నిర్వహణ లో అకౌంటబిలిటీ ఉండాలనే ఉద్దేశ్యం తో స్థానిక ప్రజలకు తెలిసేలా రోజు వారిగా విధి నిర్వహణ చేపట్టడానికి వీలుగా మూడు ప్రోఫార్మా లతో కూడిన లాగ్ బుక్ లను జవాన్ లకు అందజేయాలని దీని ద్వారా ప్రజలు ఫీడ్ బ్యాక్ ఇవ్వడానికి అవకాశం కలగడమే కాకుండా వారి పని తీరు పై ప్రజల్లో నమ్మకం ఏర్పడి పనితీరు మెరుగుపడుతుందని, నగర పరిధిలో స్వచ్ఛ ఆటో లు,ట్రాక్టర్ లు అనధికారికంగా ఎలాంటి చెత్తను బహిరంగ ప్రదేశాలలో డంప్ చేయకూడదని ప్రతి స్వచ్ఛ ఆటో రూట్ ఆప్టిమైజేషన్ ప్రకారంగా నడవాలని ఆటో లకు వివిధ రకాల చెత్తను వేయడానికి వీలుగా ఛాంబర్ లుగా విభజన ఉండాలని,తడి పొడి చెత్త ను వేరుగా సేకరించాలని ప్రమాదకర చెత్తను వేరుగా స్వీకరించాలని, హజార్డస్ చెత్త ను ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో ప్రత్యేకం గా కేటాయించిన వాహనం లోనే డంప్ చేయాలని, స్వచ్ఛ సర్వేక్షన్ కు సంబంధించిన అన్ని పారా మీటర్ లపైన జవాన్లకు సమగ్ర అవగాహన ఉండాలని గార్బేజ్ వర్నరేబుల్ పాయింట్స్ (జీ వి పి)లను ఎప్పటికపుడు క్లీన్ చేయడంతో పాటు మళ్లీ ఆ ప్రాంతంలో చెత్త వేయకుండా ముగ్గులు వేయడం తదితర కార్యకలాపాలు నిర్వహించాలని ఆర్ ఆర్ ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటిని వినియోగం లోకి తీసుకురావాలని, ప్రజా మరుగుదొడ్లను నిరంతరం మానిటరింగ్ చేయాలని నాలా లను రెగ్యులర్ గా డీ సిల్టింగ్ చేయాలని లాగ్ బుక్ లో సూచించిన నిబంధనలకు అనుగుణం గా కార్యకలాపాలను చేపట్టాలని ట్రేడ్ లైసెన్స్ లు యూజర్ ఛార్జీ లను ఖచ్చితం గా వసూళ్లు చేయాలని యుద్ధ ప్రాతిపదికన అవగాహన కార్యక్రమాలను చేపట్టి శానిటేషన్ విధి విధానాలపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని స్లడ్జింగ్ డీ స్లడ్జింగ్ లో భాగం గా ఆస్కీ వాలంటీర్ లతో కలిసి ప్రతి 3 సం.లకు ఒక్కసారి సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసుకునేలా నగర వాసులను ప్రోత్సహించాలని జవాన్ లకు కేటాయించిన డివిజన్ లలో ఫోన్ ద్వారా స్థానికులకు సమాచారం అందజేసి సెప్టిక్ ట్యాంక్ లను క్లీనింగ్ చేసుకునేలా చూడాలని మల వ్యర్థాలు అమ్మవారి పేట లోని ఎఫ్ ఎస్ టి పి లకు చేరుకునేలా మానిటరింగ్ చేయాలని జవాన్ లు సూచించిన నిబంధనల ను తప్పకుండా పాటించాలని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఆస్కీ ప్రతినిధి రాజ్ మోహన్ ఐసిసిసి ఇంచార్జి తేజస్వి వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లాకలెక్టర్

**మహబూబాబాద్ ఫిబ్రవరి11( సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలింగ్లో అధిక సంఖ్యలో పాల్గొంటున్న ప్రజలు..బుధవారం మహబూబాబాద్ పట్టణం గుమ్మడూరు 13, వ వార్డు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, తన ఓటు హక్కును వినియోగించుకున్నారు, పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఏర్పాటుచేసిన 19వ వార్డు పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఉ దయం నుండి ప్రారంభమైన పోలింగ్లో ఉత్సాహంగా అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటూ తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు, కుటుంబ సభ్యులు, మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతీ, యువకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు,ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్, వ్యయ పరిశీలకులు జి. శ్రీనివాస్, జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ పోలింగ్ సరళిని పరిశీలిస్తు అధికారులకు తగు సూచనలు జారీ చేస్తున్నారు, ఇంకా ఓటు హక్కు వినియోగించుకొని ఓటర్లకు సమాచారం అందించి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన ప్రచారం కల్పిస్తున్నారు.





# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు
- పోలింగ్ కేంద్రాల ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**రామగుండం ఫిబ్రవరి 11 ( సమయం న్యూస్).:** జిల్లాలో ము న్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్ట ర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కో య శ్రీ హర్ష మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగు ండం కార్పొరేషన్ పరిధిలో జ్యోతి నగర్ టిటిఎస్ జడ్.పి. హెచ్.ఎస్, పిటిఎస్ ఎన్టిపిసి ఎస్.టి క్లెయిర్స్, గౌతమ్ నగర్ లోని ప్రగతి పాఠశాల, రాంనగర్ లోని హాట్ హై స్కూల్, అమరావతి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రా లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల వరకు లక్షా 01 వేయి 470 మంది (56.49) శా తం తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 9.5%, 11 గంట లకు 24.31%, 1 గంట వరకు 42.12% పోలింగ్ నమో దైందని, 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకో నున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగిం చుకునే అవకాశం కల్పిస్తామని అన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను పటిష్ఠ భద్రతతో స్ట్రాంగ్ రూం కు తరలించే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం తహసిల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు

# ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**సూర్యాపేట ఫిబ్రవరి11( సమయం న్యూస్). :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం స్థానిక కృష్ణానగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన వార్డు నంబర్ 14, పోలింగ్ స్టేషన్ నంబర్ 49 వద్ద ఓటు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకుని నిర్భయంగా ఓటు వేయాలని, స్థానిక స్వపరిపాలనలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఉల్లి సాగు చేసే రైతులకు ఎకరాకు రూ.8,000 రాయితీ

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి11( సమయం న్యూస్).:** జిల్లాలో ఉల్లి సాగు చేపట్టిన రైతులకు ఉద్యాన శాఖ ద్వారా రాయితీలు అందిస్తున్నట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎ. సునిల్ కుమార్ తెలిపారు.జిల్లాలో ఉల్లి సాగు చేస్తున్న రైతులకు ఎకరాకు రూ.8,000 చొప్పున రాయితీ అందించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఉల్లి సాగు చేసిన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.రాయితీ పొందేందుకు రైతులు క్రింది పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది:

పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్
ఆధార్ కార్డు జిరాక్స్
బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్
పాస్‌పోర్ట్ సైజు ఫోటో
విత్తనాల కొనుగోలు బిల్లు

సంబంధిత ఉద్యాన శాఖ కార్యాలయంలో పత్రాలు సమర్పించిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించబడుతుంది. పరిశీలన పూర్తయ్యాక అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాలలో నేరుగా రాయితీ మొత్తాన్ని జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఉల్లి సాగు చేస్తున్న రైతులందరూ ఈ ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సూచించారు.

## మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ కు ఆహ్వానం.

**భూపాల పల్లి ఫిబ్రవరి11( సమయ్దం న్యూస్).:** శ్రీ కాళేశ్వరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు బుధవారం ఆలయ ఈఓ, పూజారి ఆహ్వానపత్రికను అందించి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో మరియు అర్చకులు కలెక్టర్ కు మహాశివరాత్రి ఉత్సవాల ప్రాధాన్యతను వివరించి, ఈ నెల 15 తేదీన నిర్వహించనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, జాగరణ, రథోత్సవం తదితర వేడుకలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.కలెక్టర్ రాహుల్ శర్మ మహాశివరాత్రి సందర్భంగా కాళేశ్వరం దేవస్థానానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారని పేర్కొంటూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు వంటి అంశాల్లో సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు.కాళేశ్వరం మహాక్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేష్, పూజారి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హిత మోడల్, గ్రీన్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన జనరల్ అబ్జర్వర్ కే శివ కుమార్ నాయుడు.



**వరంగల్ జిల్లా/ నర్సంపేట: ఫిబ్రవరి 11( సమయం న్యూస్).:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జనరల్ అబ్జర్వర్ కే. శివకుమార్ నాయుడు నర్సంపేటలో ఏర్పాటు చేసిన పర్యావరణ హిత మోడల్ పోలింగ్ స్టేషన్ మరియు గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లను బుధవారం సందర్శించారు.ఎన్నికల ఏర్పాట్లు, సౌకర్యాలు, పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఓటర్లకు అందిస్తున్న సౌకర్యాలు, పారదర్శకత, భద్రతా చర్యలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లో చేపట్టిన పర్యావరణహిత చర్యలు, పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను ఆయన అభినందించారు. మోడల్ పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, ప్రత్యేక ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జీఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు పోలింగ్ ప్రశాంతం.

**భూపాల పల్లి ఫిబ్రవరి11( సమయం న్యూస్).:** జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తైనట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ, తెలిపారు.పోలింగ్ ముగిసిన వెంటనే ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది నియమావళి ప్రకారం బాలెట్ బాక్సులను సక్రమంగా సీల్ చేసి, అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో భద్రతా చర్యలతో స్ట్రాంగ్ రూములకు తరలించారు. అన్ని బాలెట్ బాక్సులు సీసీ కెమెరాల పర్యవేక్షణలో, తగిన పోలీస్ బందోబస్తుతో కట్టుదిట్టంగా భద్రపరచబడ్డాయని తెలిపారు.స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటల భద్రతా ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు.

## కారు-బైక్ డీ ..ఒకరికి తీవ్ర గాయాలు



**రాయపోల్,ఫిబ్రవరి 12:** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో ఎదురెదురుగా వస్తున్న కారు -బైక్ ఢీకొన్న ఘటనలో బైక్ పైన ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. రాయపోల్ మండలం టెంకంపేట్ గ్రామానికి చెందిన దర్శనం బాబు (40). పని నిమిత్తం రాయపోల్ నుండి టెంకంపేట్ గ్రామానికి వెళ్తున్న క్రమంలో రాయపోల్ హై స్కూల్ మూలమలుపు వద్ద ఎదురెదురుగా కారు బైక్ ఢీకొన్నాయి. వెంటనే అక్కడి స్థానికులు 108 అంబులెన్స్ కి సమాచారం ఇవ్వగా దౌల్తాబాద్ 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భాను ప్రకాష్, పైలట్ నర్సింలు సంఘటన స్థలానికి చేరుకొని బాధితునికి ప్రథమ చికిత్స అందించి స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ గజ్వేల్ కి తరలించారు.

## పత్తి కొనుగోలు నిలిపివేసిన భారత పత్తి సంస్థ.

**జనగాం ఫిబ్రవరి11( సమయం న్యూస్) :** భారత పత్తి సంస్థ వారి యొక్క మద్దతు ధర కొనుగోళ్లు 21.02.2026 తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిగా నిలిపివేయబడునని, భారత పత్తి సంస్థ వారు, సంచాలకులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వారి ద్వారా తెలియజేసినారు. ఇట్టి సందర్భంగా జనగామ జిల్లా నందు పత్తి రైతులందరూ, ఇప్పటి వరకు పత్తిని అమ్ముకోకుండా ఉన్న వారెవరైనా, 20.02.2026 లోగా అందుబాటులో ఉన్న పత్తి కొనుగోలు కేంద్రానికి కాపాస్ కిసాన్ అప్ లో స్లాట్ బుక్ చేస్కొని వెళ్ళి, అమ్ముకొనవలసిందిగా కోరడమైనది.

## టీటీడీసీలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**అదిలాబాద్ ఫిబ్రవరి11( సమయం న్యూస్).:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా స్థానిక టీటీడీసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ వ్యవస్థను జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు వెబ్‌కాస్టింగ్ కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ కలెక్టర్ సలోని చాబ్రతో కలిసి కేంద్రంలో ఉన్న సాంకేతిక సదుపాయాలు, మానిటరింగ్ విధానాన్ని సమీక్షించారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎలాంటి అంతరాయాలు లేకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## స్ట్రాంగ్ రూం లో బ్యాలెట్ బాక్సులు



**అదిలాబాద్ ఫిబ్రవరి11( సమయం న్యూస్). :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ లో భద్ర పరిచి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్ లతో కలిసి సీల్ వేసిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా.పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు.

## పేట జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- నాలుగు మున్సిపాలిటీల ఓవరాల్ పోలింగ్ 74.04 శాతం నమోదు.
- నారాయణ పేట మున్సిపాలిటీలో 74.18శాతం.
- కోస్గి లో 74.83 శాతం.- మక్తల్ లో 70.20 శాతం.
- మద్దూరు లో 79.00 శాతం నమోదు.

**నారాయణపేట, ఫిబ్రవరి,11(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లాలోని నారాయణ పేట, కోస్గి, మక్తల్, మద్దూరు మున్సిపాలిటీలలోని 72 వార్డులకు గాను బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.బుధవారం సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిన ఓటింగ్ లో నారాయణపేట మున్సిపాలిటీలో 74.18 శాతం పోలింగ్ నమోదు అయింది. అలాగే కోస్గి మున్సిపాలిటీ లో 74.83 శాతం, మక్తల్ మున్సిపాలిటీ లో 70.20 శాతం, మద్దూరు మున్సిపాలిటీ లో 79 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో అత్యధికంగా మద్దూరు మున్సిపాలిటీలో 79.00 శాతం, అత్యల్పంగా మక్తల్ మున్సిపాలిటీలో 70.20 పోలింగ్ శాతం నమోదైంది. నాలుగు మున్సిపాలిటీల ఓవరాల్ పోలింగ్ 74.04 గా నమోదు కాగా, నాలుగు మున్సిపాలిటీలో మొత్తం 90,301మంది ఓటర్లకు గాను బుధవారం జరిగిన పోలింగ్ ద్వారా 66,859 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.నాలుగు మున్సిపాలిల్లో మొత్తం 44,122 మంది పురుష ఓటర్లుగాను 32,994 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా, 46,178 మంది మహిళా ఓటర్లకు గాను 33,864 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## మోడల్ కేంద్రం సందర్శన

**కామారెడ్డి ఫిబ్రవరి11( సమయ్దం న్యూస్) :** మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో తహసిల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు .ఈ సందర్భంగా జిల్లాలోని ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో పోలింగ్ 100 శాతం నమోదు కావాలని ఆకాంక్షించారు.

## పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లాకలెక్టర్ కే హైమావతి..



**సిద్ధిపేట ఫిబ్రవరి11( సమయ్దం న్యూస్) :** గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో మహతి విద్యనికేతన్ హై స్కూల్, బి ఎం ఆర్ డిగ్రీ కళాశాల, మైనారిటీ వెల్ఫేర్ కంప్యూటర్ సెంటర్ మరియు సెట్విన్ శిక్షణ సంస్థ, ప్రాథమిక పాఠశాల హరిజనవాడ లోనీ పోలింగ్ స్టేషన్ లలో ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ....జిల్లాలో దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ మున్సిపాలిటీలలో 72 వార్డులలో 176 పోలింగ్ కేంద్రం లలో ఓటింగ్ సరళి ప్రశాంత వాతావరణం సజావుగా సాగుతుందని తెలిపారు.సాయంత్రం 5 లోపల పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకునే అనుమతి కల్పించాలని 5 దాటక గేట్ లు మూసివేయాలని తెలిపారు.ఓటింగ్ సరళి ముగిసిన తర్వాత స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం ప్రతిదీ చెక్ చేసుకుని బ్యాలెట్ బాక్స్ లాక్ వేసి సీల్ వేసి రూట్ ఆఫీసర్ ద్వారా పోలీస్ ఎస్కార్ట్ ద్వారానే రిసెప్షన్ సెంటర్ కి వెళ్ళాలని తెలిపారు.రిసెప్షన్ సెంటర్ లో అన్ని అరేంజ్మెంట్ లు చూసుకుని బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది అందరికీ రాత్రి భోజన సదుపాయాల్లో ఎలాంటి లోటు రాకుండ చూసుకోవాలని అలాగే వారు వారి స్వగృహాలకు వెళ్లడానికి ఆయా రూట్ ల వారిగా బస్సు సౌకర్యం అందించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, తహసిల్దార్ శ్రావణ్, పోలీస్ తదితరులు ఉన్నారు.

### పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్

జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల లోని 72 వార్డులకు బుధవారం నిర్వహించిన పోలింగ్ ను రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. పోలింగ్ ను సజావుగా, ప్రశాంతంగా ముగించాలని ఆయా మున్సిపాలిటీల స్పెషల్ అధికారులకు సూచించారు.

### 19 వ వార్డులో ఎన్నికల సాధారణ పరిశీలకురాలు

నారాయణ పేట మున్సిలైటీలోని మినీ స్టేడియం గ్రౌండ్ లో గల 19వ వార్డు పోలింగ్ కేంద్రాన్ని బుధవారం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతా లక్ష్మి సందర్శించారు. పోలింగ్ బూత్ లోకి వెళ్ళి ఎన్నికల సిబ్బందితో మాట్లాడి పోలింగ్ సరళి పై ఆరా తీశారు.కాగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ నేతృత్వంలో డీఎస్పీ నల్లపు లింగయ్య ఆధ్వర్యంలో ఆయా మున్సిపాలిటీలలో సీ ఐ లు,ఎస్. ఐ.లు ఎ.ఎస్.ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసు కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు,హోంగార్డ్, పోలీసు సిబ్బంది ప్రశాంత ఎన్నికల పోలింగ్ కు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ





**సూర్యాపేట ఫిబ్రవరి11( సమయం న్యూస్).:** పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .సూర్యాపేట, హుజూర్నగర్, కోదాడ, తిరుమలగిరి, నేరేడుచర్ల మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగు తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో జడ్పి ఉన్నత పాఠశాల, ఆనంద్ విద్యా మందిర్ హై స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తేజ్ హై స్కూల్, చుక్కారామయ్య హై స్కూల్, కుడకుడలోని ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి సందర్శించి ఏర్పాట్లు, ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను సందర్శించి వెబ్కాస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా కొనసాగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, తహసీల్దార్ కృష్ణయ్య, ఎన్నికల సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్

- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్, ఫిబ్రవరి 11 ,( సమయం న్యూస్)** నిజామాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా కొనసాగింది. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో అన్ని చోట్ల పోలింగ్ మంగళవారం ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు చేరుకోవడం ప్రారంభించారు. ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 8.25 శాతం పోలింగ్ నమోదయ్యింది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 6.49 శాతం, ఆర్మూర్ లో 11.05 శాతం, బోధన్ లో 14.24 శాతం, భీంగల్ లో 9.38 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఉదయం 11 గంటల సమయానికి సగటు పోలింగ్ 22.54 శాతం జరుగగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 18.94 శాతం, ఆర్మూర్ లో 29.60 శాతం, బోధన్ లో 32.35 శాతం, భీంగల్ లో 31.09 శాతం పోలింగ్ నమోదయ్యింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి ఓటింగ్ అనూహ్యంగా పుంజుకుంది. సగటున 39.68 శాతం ఓటింగ్ జరుగగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 35.49 శాతం, ఆర్మూర్ లో 47.93 శాతం, బోధన్ లో 50.69 శాతం, భీంగల్ లో 51.53 శాతం పోలింగ్ నమోదయ్యింది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి సగటున 48.55 శాతం ఓటింగ్ జరుగగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 43.18 శాతం, ఆర్మూర్ లో 60.07 శాతం, బోధన్ లో 61.77 శాతం, భీంగల్ లో 63.65 శాతం పోలింగ్ నమోదయ్యింది. కాగా, జిల్లా ఎన్నికల అధికారి, ఇలా త్రిపాఠి నిజామాబాద్ నగరంలోని ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్, అర్సపల్లి పాఠశాల, మాలపల్లిలోని బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలోని రాం మందిర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్, పెర్కిట్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ లు, మెడికల్ క్యాంపు, వీల్ చైర్ ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అని తనిఖీ చేశారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను కలెక్టర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అబ్జర్వర్ సీహెచ్.సత్యనారాయణ రెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. కలెక్టర్ నేతృత్వంలో నాలుగు మున్సిపాలిటీల పరిధిలోనూ ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. జిల్లాలో మొత్తం 729 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటరు ఐ.డీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని, వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. ఈ నెల 13న ఉదయం 8.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాగా, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్ .సత్యనారాయణ రెడ్డి సైతం పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలన జరిపారు. ఓటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి, పోలీసు బందోబస్తు మధ్యన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు.



## ప్రశాంత వాతావరణం తో ముగిసిన పోలింగ్ ప్రక్రియ

**కామారెడ్డి ఫిబ్రవరి11( సమయం న్యూస్) :** జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మున్సిపాలిటీలలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లు సందర్శించి పరిశీలించారు.జిల్లాలో ఉదయం నుంచే ప్రారంభమైన మున్సిపల్ ఎన్నికల పోలింగ్కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీల పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైందని ,పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ,జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.మహిళలు, వృద్ధులు, యువత ఉత్సాహంగా పోలింగ్ లో పాల్గొంటున్నారని వారు పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, ర్యాంపులు, వీల్చైర్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించామని , పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ,పారదర్శకంగా కొనసాగుతోందని, పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 .00 గంటల వరకు కొనసాగనుందని, అర్హులైన ప్రతి ఓటరు తమ సమీప పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.బాన్సువాడ లో 19 వార్డులు, 39 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశాంత వాతావరణం లో పోలింగ్ ప్రక్రియ సజావుగా ప్రశాంతంగా కొనసాగుతున్నదని తెలిపారు.సమస్యాత్మక కేంద్రాలలో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి, బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ లలో వార్డులు, పోలింగ్ బూతుల వారీగా నిర్దేశిత క్రమ సంఖ్యలో బ్యాలెట్ బాక్స్ లను అమరాచలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ఎలాంటితప్పిదాలకు తావు లేకుండా లెక్కింపు ప్రక్రియను జాగ్రత్తగా చేపట్టాలని ఆదేశించారు.



## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఫిబ్రవరి11( సమయం న్యూస్) :** ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల వారీగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుల్స్, అభ్యర్థుల గ్యాలరీలను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు.కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులకు, మీడియా ప్రతినిధులకు టీ, టిఫిన్, భోజనం, త్రాగునీటి వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనుమతి ఉన్న వ్యక్తులను మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంగ్లాండ్‌ను చిత్తు చేసిన వెస్టిండీస్

**ముంబై:** టీ20 ప్రపంచకప్ లో భాగంగా ముంబైలోని వాంఖడే మైదానం వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై వెస్టిండీస్ జట్టు ఘన విజయం సాధించింది. 197 పరుగుల లక్ష్యఛేదనలో 166 పరుగుల వద్ద ఇంగ్లాండ్ జట్టు ఆలౌటైంది. దీంతో 30 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇంగ్లాండ్ బ్యాటర్లలో ఫిలిప్ సాల్ట్ 30, సామ్ కరణ్ 40, జకాబ్ 33, బట్లర్ 21 పరుగులతో రాణించినా ఓటమి తప్పలేదు. వెస్టిండీస్ బౌలర్లలో మోటీ మూడు వికెట్లు, రొస్టన్ రెండు వికెట్లు, షెఫార్డ్, జోసెఫ్ తలో వికెట్ తీశారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన విండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి.. 196 పరుగులు చేసింది. షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ (42 బంతుల్లో 76 పరుగులు) చెలరేగి ఆడటంతో కరేబియన్ జట్టు భారీ స్కోర్ చేసింది. అలానే రోస్టన్ చేజ్(29 బంతుల్లో 34 పరుగులు), జాసన్ హోల్డర్(17 బంతుల్లో 33 పరుగులు) కూడా రాణించారు. హెట్మెయర్(23) రోవ్ మన్ పావెల్(14) ఫర్వాలేదనిపించారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, జేమీ ఓవర్టన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. జోఫ్రా ఆర్చర్ , సామ్ కుర్రన్ తలో వికెట్ సాధించారు.





# పాకిస్తాన్‌కు అశ్వన్ మద్దతు

## ఉస్మాన్ తారిక్ యాక్షన్‌పై తెరపైకి మరో వివాదం

టీ20 ప్రపంచ కప్ నడుస్తున్న నేపథ్యంలో సరికొత్త వివాదం తెరపైకి వచ్చింది. పాకిస్తాన్ బౌలర్ ఉస్మాన్ తారిక్ చుట్టూ ఈ వివాదం రాజుకుంది. ఉస్మాన్ తారిక్ బౌలింగ్ యాక్షన్ పై సోషల్ మీడియాతో పాటు మాజీ క్రికెటర్లు కూడా తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి బౌలింగ్ పట్ల ఐసీసీ యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా లేటెస్ట్ గా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాతో పాకిస్తాన్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా ఉస్మాన్ తారిక్ అద్భుతంగా బౌలింగ్ చేసి జట్టును గెలిపించాడు. దీంతో అతని బౌలింగ్ యాక్షన్ పై విమర్శలు వస్తున్నాయి.

## ఉస్మాన్ తారిక్ బౌలింగ్ యాక్షన్ పై అశ్విన్ రియాక్షన్ ఇదే

టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంటులో బౌలింగ్ చేస్తున్న ఉస్మాన్ తారిక్ పైన వివాదం రాజుకున్న సంగతి తెలిసిందే. అయితే దీనిపై భారత జట్టుకు సంబంధించిన మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ (ాంప్త్రషఆఅ) తన స్టైల్లో స్పందించారు. ఉస్మాన్ తారిక్ బౌలింగ్ యాక్షన్ పై అందరు విమర్శలు చేస్తే అశ్విన్ మాత్రం అతనికి మద్దతుగా నిలిచాడు. పాకిస్తాన్ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ బౌలింగ్ యాక్షన్ అసలు కరెక్ట్ ఉందా? లేదా? అనే విషయంపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సెంటర్ లోనే తేలుతుందని క్లారిటీ ఇచ్చారు అశ్విన్. అప్పటి వరకు అనవసరమైన రాద్ధాంతం సృష్టించకూడదని కోరారు. పాకిస్తాన్ బౌలర్ ఉస్మాన్ తారిక్ బౌలింగ్ చేసేటప్పుడు చెయ్యి 15 డిగ్రీల కంటే ఎక్కువ వంగుతుందా? లేదా? అనేది చూడాలి. ఈ విషయాన్ని అంపైర్లు కంటితో చూసి చెప్పలేరని వెల్లడించారు. దీనికి టెక్నాలజీ చాలా అవసరమని తెలిపారు మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్. కానీ ఆ టెక్నాలజీ ప్రస్తుతం అందుబాటులో లేదన్నారు. రూల్స్ లో ఉన్న ఈ వెసులుబాటను బౌలర్ వాడుకుంటే అది తప్పే కాదని కుండ బద్దలు కొట్టారు. ఇక క్రీజులో ఆగి బౌలింగ్ చేయడం అతని సహజమైన స్టైల్ అన్నారు. కానీ ఐసీసీ రూల్స్ ప్రకారం అతడు వేసే బౌలింగ్ 100కు 100% కరెక్ట్ అంటూ సర్టిఫికెట్ కూడా ఇచ్చారు భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్. దీంతో రవిచంద్రన్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ఇది ఇలా ఉండగా.. టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఇండియాతో పాకిస్తాన్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 15వ తేదీన కొలంబో వేదికగా జరగనుంది. ఈ మేరకు ఇప్పటికే షెడ్యూల్ కూడా ఖరారు అయింది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ ఆడితే... ఇండియా చాలా ఇబ్బంది పడే ఛాన్సులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# రెండో మ్యాచ్‌కు టీమిండియా సిద్ధం

## టీమిండియా ముమ్మరంగా సాధన

## నేడు నమీబియాతో అమీతుమీ

## గ్రూప్-ఏలో ఢిల్లీ వేదికగా మ్యాచ్

## సంజూ శాంసన్ ఓపెనర్‌గా బరిలోకి..

## అభిషేక్ శర్మకు విశ్రాంతినిచ్చే చాన్స్

**ఢిల్లీ:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీని ఘనంగా ప్రారంభించిన టీమిండియా.. రెండో మ్యాచ్‌కు సిద్ధమైంది. గ్రూప్-ఏలో భాగంగా ఢిల్లీ వేదికగా జరిగే మ్యాచ్‌లో నమీబియాతో అమీతుమీ తేల్చుకోనుంది. అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్‌లో అతి కష్టం మీద గెలిచిన టీమిండియా.. ఈ మ్యాచ్‌లో దుమ్మురేపాలని భావిస్తోంది. ఆదివారమే ఢిల్లీకి చేరుకున్న టీమిండియా ముమ్మరంగా సాధన చేస్తోంది.అయితే ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియాకు ఎదురుదెబ్బ తగిలింది. విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ మ్యాచ్ ఆడటం సందేహంగా మారింది. ప్రస్తుతం అతను ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడు. అమెరికాతో మ్యాచ్‌లోనూ ఇదే సమస్యతో బ్యాటింగ్ చేసిన అభిషేక్ శర్మ ఫీల్డింగ్‌కు రాలేదు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న అభిషేక్ శర్మ మంగళవారం ప్రాక్టీస్ సెషన్‌లో కనిపించలేదు.



అభిషేక్ శర్మ ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడని బ్యాటింగ్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే మీడియాకు తెలిపాడు. మ్యాచ్‌కు ఇంకా రెండు రోజుల సమయం ఉందని, ఆ సమయానికి కోలుకుంటాడని ఆశిస్తున్నామని చెప్పాడు. మరోవైపు సంజూ శాంసన్ నెట్స్‌లో తీవ్రంగా ప్రాక్టీస్ చేశాడు. మరో ఓపెనర్ ఇషాన్ కిషన్‌తో కలిసి బ్యాటింగ్ సాధన చేశాడు. ఈ క్రమంలోనే నమీబియాతో మ్యాచ్‌లో సంజూ శాంసన్ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ముందస్తు చర్యల్లో భాగంగా నమీబియాతో మ్యాచ్ నుంచి అభిషేక్ శర్మకు విశ్రాంతి కల్పించనున్నారు. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో దారుణంగా విఫలమై తుది జట్టులో చోటు కోల్పోయిన సంజూ శాంసన్‌కు ఇది సువర్ణవకాశం. ఈ మ్యాచ్‌లో అతను భారీ ఇన్నింగ్స్‌తో చెలరేగితే.. తుది జట్టులో కొనసాగుతాడు. ఓపెనర్లు ఇద్దరూ లెఫ్టార్మ్ బ్యాటర్లే అయిన నేపథ్యంలో సంజూ శాంసన్ ఫామ్‌లోకి వస్తే అతనికి ప్రాధాన్యత లభిస్తోంది.తీవ్ర జ్వరంతో అమెరికాతో మ్యాచ్‌కు దూరమైన జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వనున్నాడు. అదే జరిగే మహమ్మద్ సిరాజ్‌పై వేటు పడనుంది. అమెరికాతో మ్యాచ్‌లో సిరాజ్ మూడు వికెట్లతో సత్తా చాటాడు. అయినప్పటికీ బుమ్రా రీఎంట్రీతో అతను బెంచ్‌కే పరిమితం కానున్నాడు. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో బరిలోకి దిగితే అర్ష్‌దీప్ సింగ్ కూడా బెంచ్‌కే పరిమితమవుతాడు. అతని స్థానంలో కుల్దీప్ యాదవ్ ఆడుతాడు.మిగతా కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు. ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, శివమ్ దూబే, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ బ్యాట్ ఝులిపించాల్సిన అవసరం ఉంది.

## నమీబియాతో తలపడే భారత తుది జట్టు(అంచనా)

**ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ/సంజూ శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకూ సింగ్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్/కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా/మహమ్మద్ సిరాజ్, వరుణ్ చక్రవర్తీ.**

# ఉత్కంఠ మధ్య సౌతాఫ్రికా విజయం

**అహ్మదాబాద్:** ప్రపంచం ఫిబ్రవరి 11, 2026ని గుర్తుంచుకుంటుంది. బుధవారం జరిగి మ్యాచ్‌లో అన్ని ఉత్కంఠభరితమైన పరిమితులను దాటింది. ఒకే మ్యాచ్‌లో రెండు సూపర్ ఓవర్లు. దీనిని టీ20 ప్రపంచ కప్ చరిత్రలో అత్యంత ఉత్కంఠభరితమైన పోటీ అని పిలవడం తప్పు కాదు. కొన్నిసార్లు ఆఫ్ఘనిస్తాన్ గెలుస్తుందని అనిపించింది. కొన్నిసార్లు దక్షిణాఫ్రికా తిరిగి పోరాడుతుంది. మ్యాచ్ ప్రతిక్షణం మారుతూనే ఉంది. కొన్నిసార్లు ఎవరైనా ఫ్రీ హిట్‌పై రనౌట్ అవుతారు, కొన్నిసార్లు సైరన్ మోగుతుంది. రెండు సూపర్ ఓవర్లు చివరి బంతికి వికెట్ , సిక్స్‌తో ముగిశాయి. చివరికి, దక్షిణాఫ్రికా గెలిచింది, ఆఫ్ఘన్ ఆటగాళ్లకు నిరాశ తప్ప మరేమీ మిగిల్చలేదు. టీ20 వరల్డ్ కప్‌లో బుధవారం సూపర్ మ్యాచ్ జరిగింది. బంతి బంతికి సస్పెన్స్‌తో మ్యాచ్ వావ్ అనిపించింది. మట్నదట మ్యాచ్ టై. ఆ తర్వాత సూపర్ ఓవర్ కూడా టై. మరో సూపర్ ఓవర్ లాస్ట్ బాల్ వరకూ టై వైపే వెళ్లింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో గ్రూప్ డీ ప్రత్యర్థి దక్షిణాఫ్రికాతో ఆఫ్ఘనిస్థాన్ పోటీ పడింది. టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్తాన్ దక్షిణాఫ్రికాపై బౌలింగ్ వేసి.. 6 వికెట్లకు 187 పరుగులకే పరిమితం చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ 19.4 ఓవర్లలో 187 పరుగులకు ఆలౌట్ అయింది. మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. సూపర్ ఓవర్‌లో ఆఫ్ఘనిస్తాన్ 17 పరుగులు చేసింది. అయితే దక్షిణాఫ్రికా ఆ స్కోరును సమం చేసింది. దాంతో మ్యాచ్‌ను మరో సూపర్ ఓవర్ వచ్చింది. రెండవ సూపర్ ఓవర్‌లో దక్షిణాఫ్రికా 24 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది, కానీ ఆఫ్ఘనిస్తాన్ ఆలౌట్ అయింది. ఆఫ్ఘనిస్తాన్ తన తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. ప్రోటీస్ కెనడాపై విజయంతో తమ ప్రచారాన్ని ప్రారంభించింది. ఆస్ట్రేలియా ఈ రోజు జరిగే రెండవ మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో తలపడుతుంది. ఇంగ్లాండ్ చివరి మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో తలపడుతుంది.



**దక్షిణాఫ్రికా ప్లేయింగ్ 11 -** ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), ర్యాన్ రికెల్టన్, డెవాల్డ్ బ్రూవిస్, డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్, మార్కో జాన్సన్, జార్జ్ లిండే (కార్బిన్ బాష్ స్థానంలో), కగిసో రబాడ, కేశవ్ మహారాజ్ మరియు లుంగి న్గిడి.

**ఆఫ్ఘనిస్తాన్ ప్లేయింగ్ ఎలెవన్ -** రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, గుల్బాదిన్ నైబ్, సిదిఖుల్లా అటల్, దర్వేష్ రసూలీ, అజ్మతుల్లా ఒమర్జాయ్, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్ (కెప్టెన్), ఫజల్హక్ ఫరూఖీ, నూర్ అహ్మద్ మరియు ముహమ్మద్ రెహమాన్.



## టీ20 వరల్డ్ కప్ 2026

# మాట మార్చిన బంగ్లాదేశ్

బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ తన మాట మార్చారు. ఇంతకుముందు భారత్‌లో భద్రత కారణాలను సాకుగా చూపి.. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్, ఐసీసీ మీద ఒత్తిడి తీసుకు వచ్చిన విషయం తెలిసిందే. కానీ భారత్‌లో అలాంటి పరిస్థితులు లేకపోవడంతో ఐసీసీ ఒప్పుకోలేదు. దీంతో బంగ్లాదేశ్ మెగాటోర్నీ నుంచి వైదొలగింది. ఈ నేపథ్యంలో.. ఐసీసీ, ఆ స్థానంలో స్కాట్లాండ్‌కు అవకాశం కల్పించింది. అయితే తాజాగా ఆసిఫ్ నజ్రుల్ గతంలో తాను చేసిన వ్యాఖ్యలపై యూటర్న్ తీసుకున్నారు. 'జాతీయ గౌరవాన్ని కాపాడటం కోసం' ఈ నిర్ణయాన్ని క్రికెట్ బోర్డు, ఆటగాళ్లు తీసుకున్నారన్నారు. 'ప్రభుత్వం ఈ నిర్ణయం ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో ఆటగాళ్లకు వివరించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం. ఐసీసీ మాకు న్యాయం చేస్తుందని మేము అనుకోవడం లేదు. మేం ప్రపంచకప్‌లో ఆడతామా.. లేదా.. అనేది పూర్తిగా మా ప్రభుత్వ నిర్ణయం మీద ఆధారపడి ఉంటుంది' అని ఆయన జనవరి 22న విలేకరులతో అన్నారు. అయితే గతంలో చేసిన వ్యాఖ్యలకు పూర్తి విరుద్ధంగా మంగళవారం ఆయన మాట్లాడటం గమనార్హం. 'ప్రపంచ కప్ ఆడకపోవడంపై మాకు ఎటువంటి చింత లేదు. దేశభద్రత, జాతీయ గౌరవాన్ని కాపాడటం కోసం బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్, ఆటగాళ్లు ఈ నిర్ణయం తీసుకున్నారు' అని ఆసిఫ్ విలేకరులతో అన్నారు. అలాగే ఈ విషయంలో బంగ్లాదేశ్‌పై చర్యలుండబోవని ఐసీసీ ప్రకటించిన విషయం తెలిసిందే.

# షమీ, సర్ఫరాజ్ ఖాన్‌కు మొండిచేయి



భారత క్రికెట్ నియంత్రణ మండలి 2025-26 సీజన్‌కు సంబంధించి ఆటగాళ్ల వార్షిక సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను విడుదల చేసింది. ఈసారి ప్రకటించిన జాబితాలో ఊహించని మార్పులు చోటుచేసుకున్నాయి. టీమిండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గ్రేడ్ తగ్గడం ఒక ఎత్తైతే.. స్టార్ పేసర్ మహమ్మద్ షమీ, యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ వంటి ప్లేయర్లకు అసలు కాంట్రాక్టే దక్కకపోవడం మరో ఎత్తు. గతంలో 34 మందికి చోటు కల్పించిన బీసీసీఐ, ఈసారి ఆ సంఖ్యను 30కి తగ్గించింది. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఒక నిర్దిష్ట సీజన్‌లో కనీసం నిర్ణీత సంఖ్యలో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడితేనే సెంట్రల్ కాంట్రాక్ట్‌కు అర్హత లభిస్తుంది. మహమ్మద్ షమీ, సర్ఫరాజ్ ఖాన్, ఇషాన్ కిషన్, ముకేశ్ కుమార్‌లు గత కాంట్రాక్ట్ సైకిల్‌లో ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడలేదు. షమీ గాయం కారణంగా సుదీర్ఘ కాలం దూరంగా ఉండగా, సర్ఫరాజ్ ఖాన్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నా తుది జట్టులో అవకాశం దక్కలేదు. దీంతో వీరికి కాంట్రాక్ట్ రెన్యూవల్ కాలేదు. ఇది షమీ కెరీర్‌పై సెలక్టర్ల ఆలోచనను స్పష్టం చేస్తోంది. ఈసారి గ్రేడ్-ఏ లో కేవలం శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా మాత్రమే చోటు దక్కించుకున్నారు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గ్రేడ్-బీ కి పరిమితమయ్యారు. వీరు కేవలం ఒకటి లేదా రెండు ఫార్మాట్లకే పరిమితం కావడం లేదా భవిష్యత్తు ప్రణాళికల్లో యువ ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఈ మార్పు జరిగినట్లు తెలుస్తోంది. ఆశ్చర్యకరంగా, నిలకడగా రాణిస్తున్న ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ గ్రేడ్-సి కి పడిపోయారు.



# ఇక డాక్టర్ శ్రీలీల

## ఎంబిబిఎస్ పట్టా పుచ్చుకున్న నటి

టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల తన జీవితంలో ఒక అద్భుతమైన ఘట్టాన్ని పూర్తిచేసుకుంది. వెండితెరపై నటిగా అలరిస్తున్న ఆమె, ఇప్పుడు అధికారికంగా డాక్టర్ శ్రీలీలగా మారారు. తన మెడికల్ డిగ్రీని విజయవంతంగా పూర్తి చేసిన శ్రీలీల తాజాగా కాన్వొకేషన్ వేడుకలో మెడిసిన్ పట్టాను అందుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు ఫొటోలు వైరల్‌గా మారాయి. నిజానికి శ్రీలీల తన తల్లి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలత గారిని స్ఫూర్తిగా తీసుకుని మెడిసిన్ వైపు అడుగులు వేశారు. గత ఏడాది చేతినిండా సినిమాలతో అత్యంత బిజీగా ఉన్నప్పటికీ, తన లక్ష్యం కోసం చదువుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఒక్కోసారి రోజంతా షూటింగ్‌లతో బిజీగా ఉంటూనే, విరామ సమయంలో పుస్తకాలు చదువుతూ ఆమె పడ్డ శ్రమ ఇప్పుడు ఫలించింది. చిన్నతనంలో తన అమ్మమ్మ అనారోగ్యం పాలైనప్పుడు ఒక వైద్యురాలిగా సేవ చేయాలన్న తన కోరికను ఆమె నేడు నెరవేర్చుకున్నారు.



# నిఖిల్ స్వయంభు టీజర్ విడుదల

యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'స్వయంభు'. సమ్మర్ కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం బుధవారం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో అత్యున్నత సాంకేతిక విలువలతో, 3ఆ ఫార్మాట్‌లో రూపొందిన ఈ టీజర్ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నిఖిల్ క్రీస్తుశకం 985 నాటి పరాక్రమవంతుడైన యోధుడిగా కనిపిస్తున్నారు. భారీ సెట్టింగ్‌లు, అద్భుతమైన పీరియడ్ వార్ సీక్వెన్స్‌లతో కూడిన ఈ టీజర్, నిఖిల్ మేకోవర్ మరియు ఆయన యుద్ధ విన్యాసాలను అద్భుతంగా ఆవిష్కరించింది. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ విజువల్స్ సమకూర్చారు. 'కార్తికేయ-2' విజయం తర్వాత నిఖిల్ నటిస్తున్న ఈ చిత్రంపై టాలీవుడ్‌తో పాటు దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.




# తొలి జీతంతో స్కూలు ప్రారభం

## నటి మోనాలిసా కీలక నిర్ణయం

మహా కుంభమేళాలో పూసల దండలు అమ్ముతూ ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించిన 'కుంభమేళా బ్యూటీ' మోనాలిసా ఇప్పుడు తన జీవితంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. తన మొదటి సినిమా నుంచి వచ్చే రెమ్యునరేషన్‌తో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభిస్తానని ప్రకటించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. సాధారణ జీవితం నుంచి సినీ రంగం వరకు ఆమె చేసిన ఈ ప్రయాణం ఇప్పుడు ఎంతో మందికి ప్రేరణగా మారింది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సమయంలో మోనాలిసా దండలు అమ్ముతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమెకు అనూహ్యంగా సినిమా అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం ఆమె సినీ పరిశ్రమలో అడుగుపెట్టి వరుస చిత్రాలతో బిజీగా మారింది. ఇటీవల ఆమె తొలి హిందీ చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భావోద్వేగానికి గురైంది. సినీ ప్రపంచంలోకి వచ్చినా తన పాత జీవితాన్ని ఎప్పటికీ మర్చిపోనని, ఆ అనుభవాలే తనకు బలం ఇచ్చాయని తెలిపింది. ఇటీవల మోనాలిసా మళ్లీ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లి గంగా తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించింది. తన జీవితాన్ని మార్చిన ఆ స్థలానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజానికి తిరిగి ఏదో చేయాలనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. మధ్యప్రదేశ్‌లోని ఖార్గోన్ జిల్లాలో బాలికల కోసం పాఠశాల స్థాపించాలన్నదే తన కల అని చెప్పింది. ఆ ప్రాంతాల్లో అమ్మాయిలకు సరైన విద్యావకాశాలు లేవని, చదువు లేక వెనుకబడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. బాలికల విద్య ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని, అందుకే తన సంపాదనను వ్యక్తిగత సౌకర్యాల కోసం కాకుండా భవిష్యత్ తరాల కోసం వినియోగించాలనుకుంటున్నానని మోనాలిసా స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆమె మూడు సినిమాలతో బిజీగా ఉంది. అందులో రెండు తెలుగు చిత్రాలు కాగా, మరోటి హిందీ చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్'. సినీ రంగంలో ఎదుగుతూ సమాజానికి సేవ చేయాలన్న ఆమె సంకల్పం నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది.




# పవన్, సురేందర్ రెడ్డి కాంబో

## పక్కా మాస్ ఎంటర్టైనర్ మూవీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ఈ భారీ ప్రాజెక్ట్ గురించి ఫిలిం నగర్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సురేందర్ రెడ్డి అంటే స్టైలిష్ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తాడు. కానీ ఈసారి పవన్ కళ్యాణ్ కోసం ఆయన తన పంథాను పూర్తిగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. పవన్ చేసిన యాక్షన్ సినిమా కంటే భిన్నంగా గతంలో సురేందర్ రెడ్డి అందించిన 'కిక్', 'రేసుగుర్రం' తరహాలో పక్కా హై-వోల్టేజ్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను పవన్ కోసం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ బాడీ లాంగ్వేజ్‌కు సరిపోయే మేనరిజమ్స్‌తో కూడిన వినోదాన్ని వెలికితీయడమే లక్ష్యంగా రచయిత వక్కంతం వంశీ ఈ స్క్రిప్ట్‌ను రూపొందించినట్లు సమాచారం. ఈ సినిమాలో పవన్‌కు జోడీగా ప్రభాస్ 'ఫౌజీ' సినిమా హీరోయిన్ ఇమాన్వీ పేరు ప్రముఖంగా వినిపిస్తుండటం విశేషం. మ-రోవైపు ఈ చిత్రానికి సంబంధించి మరో క్రేజీ అప్‌డేట్ ఏమిటంటే, ఇందులో పవన్ కళ్యాణ్‌కు తమ్ముడిగా ఒక యువ అగ్ర హీరో నటించే అవకాశం ఉందని, అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో సాగే పక్కా మాస్ మూవీగా ఇది ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. నిర్మాత రామ్ తాళ్లూరి దాదాపు రూ. 250 కోట్ల భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తన రాజకీయ బాధ్యతల నడుమ షూటింగ్‌లో పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. 2026 మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా ఈ సినిమాను లాంఛనంగా ప్రారంభించి, 2027 సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ పక్కా ఎ÷-లాన్‌తో ఉన్నారు. ఇప్పటికే పవన్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' మార్చి 26, విడుదల కానుండగా, ఆ వెంటనే ఈ భారీ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది.





# ఓటిటిలోనూ దురంధర్ దూకుడు

ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్'. దాదాపు రెండు నెలలు థియేటర్‌లలో సందడి చేసి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన ఈ చిత్రం.. ఇప్పుడు ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'ధురంధర్'.. జనవరి 30న నెట్‌ఫ్లిక్స్ వేదికగా డిజిటల్ ప్రేక్షకుల ముందుకు అందుబాటులోకి వచ్చింది. స్ట్రీమింగ్‌కు వచ్చిన తొలిరోజు నుంచే వ్యూస్‌లో సత్తా చూపిస్తూ పలు రికార్డులను సొంతం చేసుకుంటోంది. పదిరోజుల్లో ఈ సినిమాకు దాదాపు 16 మిలియన్ల వ్యూస్ (15.9) వచ్చినట్లు నెట్‌ఫ్లిక్స్ తెలిపింది. మొదటి మూడు రోజుల్లోనే 7.6మిలియన్ల వ్యూస్‌తో గ్లోబల్ టాప్-10 నాన్ ఇంగ్లీష్ ఫిల్మ్స్ జాబితాలో నెం.1 స్థానంలో నిలిచిన 'ధురంధర్'. ఫిబ్రవరి 2 నుంచి 8 వరకూ 8.2 మిలియన్ల వ్యూస్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఏకంగా 11 దేశాల్లో నం.1 స్థానంలో కొనసాగుతోంది. తొలిభాగం సూపర్ హిట్ కావడంతో చిత్రబృందం రెట్టింపు ఉత్సాహంతో రెండో పార్ట్‌ను విడుదల చేసేందుకు సిద్ధమైంది. మొదటి భాగానికి మించి ఇది విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత జ్యోతి దేశ్‌పాండే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అందుకే ఐదు భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. తొలి చిత్రానికి కొనసాగింపుగా 'ధురంధర్2' రెడీ అవుతోంది. మార్చి 19న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన టీజర్ పార్ట్2పై అందరినీ ఆకట్టుకున్న విషయం తెలిసిందే.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# సైబరాబాద్ పరిధిలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు



### పోలింగ్ కేంద్రాలను స్వయంగా తనిఖీ చేసిన సైబరాబాద్ సీపీ డాక్టరు ఎమ్ రమేష్

### భద్రతా ఏర్పాట్లపై పోలీసు సిబ్బందికి అధికారుల దిశానిర్దేశం



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11 (సమయం న్యూస్):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల బందోబస్తును సైబరాబాద్ సీపీ డాక్టరు ఎమ్ రమేష్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీపీ తొలుత కుత్బుల్లాపూర్ జోన్‌లోని మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లంపేట మున్సిపాలిటీలో గల రావెల్ కోల్ జెడ్ పీ హెచ్ ఎస్, ఎల్లంపేట జెడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అనంతరం జీనోమ్ వ్యాలీ, శేరిలింగంపల్లి జోన్లలోని వివిధ మున్సిపాలిటీలలో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

**నిరంతరం అప్రమత్తంగా ఉండాలి**

బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడిన సీపీ.. భద్రతలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీ సీ పీ సీ హెచ్ శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ ఇన్ ఛార్జ్ డీ సీ పీ సాయి మనోహర్, ఎస్ బీ డీ సీ పీ సుధీంద్ర, క్రైమ్స్ డీ సీ పీ ముత్యం రెడ్డి, డబ్ల్యూ అండ్ ఎస్ డబ్ల్యూ డీ సీ పీ సృజన కరణం పాల్గొన్నారు. వీరితో పాటు ఏ డీ సీ పీ లు సత్యనారాయణ, పురుషోత్తం, ఉదయ్ రెడ్డి, ఏ సీ పీ లు బాల గంగి రెడ్డి, శ్రీనివాస్ కుమార్, శంకర్ రెడ్డి తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.





# జూలపల్లిలో ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

- 150 మందికి పైగా వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ
- పేదల ఆరోగ్యమే లక్ష్యం: సర్పంచ్ పాటకుల అనుష

**జూలపల్లి, ఫిబ్రవరి 11 (సమయం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లోని పేదల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు ఎంతో అవసరమని జూలపల్లి గ్రామ సర్పంచ్ పాటకుల అనుష పేర్కొన్నారు. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని.. వయసుతో నిమిత్తం లేకుండా రక్తపోటు (బీ పీ), మధుమేహం (షుగర్) వంటి పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం జూలపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు నేతృత్వంలోని వైద్య బృందం సుమారు 150 మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే ఈ శిబిరాల ఉద్దేశమని తెలిపారు. తమ ఆసుపత్రిలో సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని కిరణ్ వెల్లడించారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ప్రభుత్వ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య భద్రత, ఈ హెచ్ ఎస్, ఇన్సూరెన్స్ వంటి నగదు రహిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజర్ కోట కరుణాకర్, దాసరి శ్రీకాంత్, అజయ్, వార్డు సభ్యులు ఆవుల రాజు, పాటకుల జ్యోత్స్న, ఏదుల కనకయ్య, బొంగాని వనిత పాల్గొన్నారు. వీరితో పాటు పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య, బొంగాని రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాటకుల అనిల్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సాహిత్యమే సమాజానికి చైతన్య స్ఫూర్తి

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్
- ఘనంగా 'శేరసం' ద్వితీయ వార్షికోత్సవం
- కవులే సమాజానికి అనాధికార శాసనకర్తలు
- కవితా సంకలనం ఆవిష్కరణ.. అలరించిన కవి సమ్మేళనం



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11 (సమయం న్యూస్):** సాహిత్యమే సమాజ చైతన్యానికి అసలైన స్ఫూర్తినిస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. చందానగర్ లోని సరస్వతి విద్యా మందిర్ లో శేరిలింగంపల్లి రచయితల సంఘం (శేరసం) ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవం, కవి సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గనుల శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. డి. రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో కవుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఎన్ని ఆస్తులు కూడబెట్టినా రాని మానసిక ప్రశాంతత మంచి సాహిత్య గ్రంథ పఠనం ద్వారా సిద్ధిస్తుందని తెలిపారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీతలైన విశ్వనాథ సత్యనారాయణ, సి. నారాయణరెడ్డి, రావూరి భరద్వాజ్ వంటి మహనీయులు నేటి కవులకు ఆదర్శంగా నిలుస్తారని చెప్పారు. స్థానిక కవులు, కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి తెలుగు భాషా సాహిత్యాల మనుగడకు కృషి చేస్తున్న 'శేరసం' నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రముఖ కవి, విమర్శకులు గంటా మనోహర్ రెడ్డి, రామకృష్ణ చంద్రమౌళి, అంజని కుమారి, టి. రామస్వామి యాదవ్ ప్రసంగించారు. మనిషిని కదిలించేది, నడిపించేది కవిత్వమేనని.. కవులే సమాజానికి అనాధికార శాసనకర్తలని అభివర్ణించారు. ఈ వేదికపై అబ్దుల్ రషీద్ సంకలన కర్తగా రూపొందించిన 'ఇస్లామిక్ సాహితీ వేదిక' కవితా సంకలనాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఈ సభకు శేరసం అధ్యక్షులు మోటూరి నారాయణ రావు సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఉపాధ్యక్షులు జేవీ కుమార్ చేపూరి, ప్రధాన కార్యదర్శి రవీందర్ బాబు అరవా, భీమా శ్రీనివాస రావు, విశ్వనాథరెడ్డి, చంద్రశేఖర్ రావు కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సునీతా రెడ్డి, ప్రీతం, కట్ల చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, శేరసం కవులు డాక్టర్ రమ్య స్వరూప్, కొలచన విజయ భారతి పాల్గొన్నారు.

# అక్రెడిటేషన్ లేదని విలేకరికి పాసులు నిరాకరణ

### బిచ్కుంద మున్సిపల్ కమిషనర్ దురుసు ప్రవర్తన



**జుక్కల్, ఫిబ్రవరి 11 (సమయం న్యూస్):** బిచ్కుంద మున్సిపల్ కమిషనర్ స్థానిక రిపోర్టర్ పట్ల అధికార దర్పం ప్రదర్శించారు. అక్రెడిటేషన్ కార్డు లేదనే నెపంతో మీడియా పాసులు ఇచ్చేందుకు నిరాకరించారు. ఈ క్రమంలో విలేకరిని కించపరుస్తూ మాట్లాడటం వివాదాస్పదమైంది. స్థానిక నాయకుల ఒత్తిడితోనే కమిషనర్ కావాలని వేధిస్తున్నారని జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారి హోదాలో ఉండి విలేకరులను అవమానించడం సరికాదని.. కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# దేవరకద్రలో పోటెత్తిన ఓటర్లు

### 85.51 శాతం పోలింగ్ నమోదు

### మొత్తం 10,070 ఓట్లకు గాను 8,611 మంది ఓటు హక్కు వినియోగం



**దేవరకద్ర, ఫిబ్రవరి 11 (సమయం న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర పురపాలక సంఘానికి బుధవారం జరిగిన ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 12 వార్డుల పరిధిలో 85.51 శాతం పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీలో మొత్తం 10,070 మంది ఓటర్లు ఉండగా.. అందులో 8,611 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని అధికారులు తెలిపారు. వార్డుల వారీగా పోలింగ్ సరళిని పరిశీలిస్తే.. 1వ వార్డులో మొత్తం 843 ఓట్లకు గాను 715 ఓట్లు, 2వ వార్డులో 831 ఓట్లకు 641 ఓట్లు, 3వ వార్డులో 846 ఓట్లకు 724 ఓట్లు పోలయ్యాయి. 4వ వార్డులో 805 ఓట్లకు 739 మంది, 5వ వార్డులో 881 ఓట్లకు 737 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే 6వ వార్డులో 885 ఓట్లకు 720, 7వ వార్డులో 820 ఓట్లకు 733, 8వ వార్డులో 808 ఓట్లకు 695 ఓట్లు నమోదయ్యాయి. ఇక 9వ వార్డులో 854 ఓట్లకు 737, 10వ వార్డులో 824 ఓట్లకు 790 ఓట్లు పోలవగా.. 11వ వార్డులో 906 ఓట్లకు 737, 12వ వార్డులో 766 ఓట్లకు గాను 643 ఓట్లు పోలయ్యాయి.

# అమ్మ గెలుపు కోసం కూతురు తొలి ఓటు

**తూప్రాన్ మున్సిపల్ పోరులో ఆసక్తికర దృశ్యం**

**8వ వార్డు అభ్యర్థి తల్లి రాధాకుమారికి ఓటేసిన కూతురు పవిత్ర**



**తూప్రాన్, ఫిబ్రవరి 11 (సమయం న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలో బుధవారం జరిగిన ఎన్నికల్లో ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. రాజకీయాల్లో అరుదుగా కనిపించే తల్లీకూతుళ్ల అనుబంధానికి ఈ ఎన్నికలు వేదికయ్యాయి. తూప్రాన్ మున్సిపల్ 8వ వార్డు నుంచి బీఆరెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బొడ్డు రాధాకుమారి బరిలో నిలిచారు. ఇదే వార్డులో ఆమె కూతురు బొడ్డు పవిత్ర (18) ఓటరుగా నమోదయ్యారు. అమ్మకు అండగా.. వయసు రీత్యా ఇప్పుడే ఓటు హక్కు పొందిన పవిత్ర.. తన జీవితంలోనే తొలి ఓటును తల్లి కోసం వినియోగించుకున్నారు. 8వ వార్డు పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఆమె తన తల్లి రాధాకుమారికి ఓటు వేశారు. ప్రజాస్వామ్య పండుగలో తన మొదటి ఓటును కన్నతల్లికే వేసే అవకాశం రావడం పట్ల పవిత్ర హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తల్లి విజయానికి తనవంతు సాయంగా తొలి ఓటు వేయడం విశేషంగా నిలిచింది. యువత ఓటింగ్ ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొనడానికి ఈ సంఘటన స్ఫూర్తిగా నిలుస్తోంది.

# ఏడుపాయల వన దుర్గ సన్నిధిలో ఎమ్మెల్యే రోహిత్

**నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం ప్రత్యేక పూజలు**

**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది**



**మెదక్ టౌన్, ఫిబ్రవరి 11 (సమయం న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాతను మెదక్ ఎమ్మెల్యే డాక్టరు మైనంపల్లి రోహిత్ బుధవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు ఈ సందర్భంగా రోహిత్ రావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. తల్లి దయతో ప్రజలందరూ చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. దర్శనం అనంతరం ఆలయ సిబ్బంది ఆయనకు శాలువా కప్పి గౌరవించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో యువకుడి మృతి


**బాధిత కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ యువత**

**5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత**



**కొల్చారం, ఫిబ్రవరి 11 (సమయం న్యూస్):** కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున ఒక విషాద సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బురిగల్ల రాములు (26) అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న రాములును ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. మృతదేహాన్ని గ్రామానికి తరలించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. యువత ఉదారత మృతి చెందిన రాములు అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి కావడంతో గ్రామంలో ఉన్న యువకులు స్పందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో యువకులందరూ కలిసి 5000 రూపాయల నగదును పోగుచేసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగమేశ్వర్, యూత్ అధ్యక్షులు సందీప్, ఉపాధ్యక్షులు గురు ప్రసాద్, అనిల్, పవన్, ఆనంద్, రవి ముదిరాజ్, రాజు సహా పలువురు పాల్గొన్నారు. రాములు మృతి పట్ల గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేశారు.






# మద్యం అమ్మితే లక్ష జరిమానా

**శంకాపూర్ పంచాయతీ సంచలన నిర్ణయం**

## నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ ఫైన్.. పట్టించిన వారికి 20 వేల నజరానా

- ఎన్నికల హామీ మేరకు గ్రామంలో మద్యనిషేధ తీర్మానం

**నార్సింగి, ఫిబ్రవరి 11 (సమయం న్యూస్):** మెదక్ జిల్లా నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలో మద్యపాన నిషేధం దిశగా చారిత్రాత్మక అడుగు పడింది. గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వహణను పూర్తిగా నిలిపివేయాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ సంతోష్, ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఈ మేరకు మద్యనిషేధ తీర్మానాన్ని ఆమోదించారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామ సభలో తీసుకున్న నిర్ణయాలు బుధవారం నుంచే అమల్లోకి వచ్చాయి. ఎవరైనా తీర్మానానికి వ్యతిరేకంగా మద్యం విక్రయిస్తే 1 లక్ష రూపాయల జరిమానా విధిస్తారు. మద్యం కొనుగోలు చేసే వారికి 50,000 రూపాయల ఫైన్ పడుతుంది. గ్రామంలో రహస్యంగా మద్యం విక్రయించే వారిని పట్టించిన వారికి పంచాయతీ తరపున 20,000 రూపాయల నగదు బహుమతి అందజేయాలని సభలో తీర్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ మాట్లాడుతూ.. మద్యం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యానికి బానిసైన వారి ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా ఉండేందుకు, సామాజిక ప్రశాంతత కోసమే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. బెల్ట్ షాపుల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుక్కాపూర్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

**సర్పంచ్ ఆంజనేయులు**

**గ్రామాభివృద్ధే లక్ష్యంగా గ్రామసభలో తీర్మానం**

**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో సీసీ రోడ్ల నిర్మాణం**



**కొల్చారం, ఫిబ్రవరి 11 (సమయం న్యూస్):** కొల్చారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు వెల్లడించారు. బుధవారం తుక్కాపూర్ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలపై వార్డు సభ్యులు, గ్రామస్తులతో చర్చించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల కల్పన గ్రామంలో కొత్తగా పంచాయతీ భవనం నిర్మించడంతో పాటు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆరే రవీందర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఊరేగింపు

**కొల్చారం, ఫిబ్రవరి 11 (సమయం న్యూస్):** దుర్గమ్మ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. బుధవారం కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనాపూర్ శివారులో గల ఆనకట్ట వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవంతుని కృపతో రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆమె కోనాపూర్‌లో జరిగిన ఒక వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు సంతోష్ రావు పాల్గొన్నారు. వీరితో పాటు సర్పంచులు నిర్మల, మల్లేశం, దొడ్ల ఆంజనేయులు, యువ నాయకులు సురేష్, రాజు, నరసింహులు, సిద్ధి రాములు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బూత్ ల సందర్శన**

**నాయకులతో కలిసి ఓటింగ్ సరళిపై ఆరా**



**దేవరకద్ర, ఫిబ్రవరి 11 (సమయం న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం జరిగిన ఎన్నికల సరళిని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) పరిశీలించారు. ఎమ్మెల్యే వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ జరుగుతున్న తీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి పరిస్థితిని సమీక్షించిన ఎమ్మెల్యే.. ఓటర్ల రాక, పోలింగ్ శాతం తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియ నిబంధనల ప్రకారం ప్రశాంతంగా సాగడం పట్ల నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.




# క్రమశిక్షణతో చదివితేనే ఉత్తమ ఫలితాలు

- కెరీర్ మేనిఫెస్టేషన్ నిపుణులు ప్రభు కుమార్
- పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై ప్రత్యేక అవగాహన

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 11 (సమయం న్యూస్):** విద్యార్థులు క్రమశిక్షణతో చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని కెరీర్ మేనిఫెస్టేషన్ నిపుణులు ప్రభు కుమార్ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కే జీ బీ వీ, మిర్జాపల్లి హైస్కూల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. పరీక్షల్లో అత్యధిక మార్కులు తెచ్చుకోవడం ఎలా, జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలంటే ఎం చేయాలి అనే అంశాలపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు అనవసర ఒత్తిడికి గురికావద్దని ప్రభు కుమార్ సూచించారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే చదువుపై ఏకాగ్రత కుదురుతుందని, తద్వారా అధిక మార్కులు సాధించవచ్చని స్పష్టం చేశారు. విద్యాభ్యాసంలో సరైన పద్ధతులు పాటించాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ ఓ పుష్పవేణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వాణి కుమారి, ఎస్ ఓ గీత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.